# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 27, ఆగస్టు 2023 16 పేజీలు


## దివ్యాంగులకు పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



2లో...

# రైతులకు బాగు..

# ఆయిల్ పామ్ సాగు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** దేశంలో వంట నూనెల వినియోగం ఎక్కువ. ఇందుకు విదేశాల నుంచి పామాయిల్ గింజలను దిగుమతి చేసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆయిల్ పామ్ సాగుతో విదేశాలకు ఎగుమతి చేసి ఆర్థిక అభివృద్ధి సాదించాయి. అదేవిధంగా తెలంగాణ రైతులు కూడా లాభపడాలని సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్‌సాగును ప్రోత్సహిస్తున్నారు. రైతులకు రాయితీపై మొక్కలు అందించేందుకు వీలుగా నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు సిద్ధంగా ఉంచాలన్నారు.



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం

రైతులకు ఆయిపామ్ మొక్కలు అందించేందుకు సిద్ధం

2 లో..



2వ పేజీలో...

## రాష్ట్రంలో బెంగాల్ తరహా పాలన

# కొనసాగుతుంది

### రాక్షస రాజ్యాన్ని తరిమికొట్టి రామరాజ్యం తెస్తాం

### ముస్లింల వెనుకబాటుకు కారణం ఎంఐఎం

### బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్

**వేములవాడ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బెంగాల్ తరహా పాలన కొనసాగుతుందని బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ అన్నారు. శనివారం వేములవాడకు వచ్చిన ఆయన ముందుగా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని బీమేశ్వర గార్డెన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా పార్టీ బలోపేతం చేసేందుకు ప్రజలు కార్యకర్తల అభిప్రాయం తెలుసుకునేందుకు ప్రవాస్‌లో భాగంగా 119 నియోజకవర్గాలకు ఒక్క ఎమ్మెల్యేను నియమించారని తెలిపారు.

## సైబర్ నేరాలపై వెంటనే కేసులు నమోదు చేయాలి

2లో...

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** సైబర్ నేరాలు జరిగిన వెంటనే కేసులను నమోదు చేయాలని కరీంనగర్‌పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు కమీషనరేట్‌లోని పోలీస్ అధికారులను ఆదేశించారు.



2లో...

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

### కోటి వృక్షార్చనలో జిల్లాలో 2.5లక్షల మొక్కల పెంపకం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** భావితరాలకు ఆహ్లాదరకమైన జీవనవిధానం అందించటానికి ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిరిపురం గ్రామంలో సంపద వనంలో ఆయన మొక్కలను నాటారు.

# రైతులకు బాగు.. ఆయిల్ పామ్ సాగు

మొదటి పేజీ తరువాయి..

ఆయిల్ ఫామ్ పంట వేసుకొని మూడు సంవత్సరాలు వేరే ఇతర పంటలను కూడా వేసుకొని రైతులు లబ్ధిపొందే అవకాశాలున్నాయి. ఆయిల్ పామ్ ఒక్కసారి పంట చేతికొచ్చాక అధిక లాభంలో రైతులు పడతారని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయిల్ పామ్‌కు ఉన్న డిమాండ్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీనిని సాగు విస్తీర్ణం భారీగా పెరిగింది. ప్రభుత్వం రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించడంతో పాటు మొక్కల కోసం బిందు సేద్యం పరికరాలు రాయితీపై అందించాలని నిర్ణయించింది. ఇప్పటికే వేలాది సంఖ్యలో రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకుంటున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే పంట కావడంతో రైతులు కూడా ఈ పంట వైపు మొగ్గు చూపుతున్నారు. రైతులకు మొక్కలు రాయితీపై అందించడంతో పాటు బిందు సేద్యం పరికరాలను కూడా రాయితీపై ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో మొక్క ధర రూపాయలు 117 కాగా రైతులకు రూ.84 రాయితీ పోను రైతు వాటాగా రూ. 33 చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఆయిల్ పామ్ మొక్కలను గతంలో విదేశాల నుంచి తెప్పించేవాళ్లు ఈఏడాది రాష్ట్రం మొత్తంలో సాగు విస్తరణ భారీగా పెంచాలని నిర్ణయించేకోవడంతో స్థానికంగా మొక్కలు తయారు చేశారు.

**తక్కువ నీటి వినియోగంతో...** ఆయిల్ పామ్ తోటలకు నీరు బాగానే అవసరం. వేసవిలోనూ నీరందించే బోరు బావుల కింద సాగు చేయడం మేలు. అయితే ఎకరం వరి సాగుకు అవసరమయ్యే నీటితో 3-4 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు. ఎకరానికి 50 నుంచి 57 మొక్కలు సమాంతరం త్రిభుజాకార పద్ధతిలో నాటుకోవాలి.

**ఆయిల్ పామ్ తోటలతో ప్రయోజనాలు...** ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత నాలుగో ఏడాది నుంచి కాపు మొదలై 30 ఏళ్ల పాటు ఆదాయం పొందవచ్చు. ఈ మొక్కల పెరిగే వరకు మొదటి మూడేళ్ల అంతర పంటలు సాగు చేసుకోవచ్చు. ఈతోటకు తెగుళ్లు, చీడపీడల బెడద తక్కువ. ప్రకృతి వైపరీత్యాలను సైతం ఈ మొక్కలు సమర్థంగా తట్టుకుంటాయి. అలాగే అడవి పందులు, దొంగల బెడద ఉండదు.

# రాష్ట్రంలో బెంగాల్ తరహా పాలన కొనసాగుతుంది

మొదటి పేజీ తరువాయి..



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా పార్టీ బలోపేతం చేసేందుకు ప్రజలు కార్యకర్తల అభిప్రాయం తెలుసుకునేందుకు ప్రవాస్‌లో భాగంగా 119 నియోజక వర్గాలకు ఒక్క ఎమ్మెల్యేను నియమించారని తెలిపారు. తెలంగాణలో నియంతృత్వ కుటుంబ పాలనతో ప్రజలు విసిగిపోతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపి నాయకులు కార్యకర్తలపై హనుమకొండలో బిఆర్ఎస్, పోలీసులు కలిసి దాడులు చేశారన్నారు. బిఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడానికి రాష్ట్రంలో భయానక వాతావరణంలో సృష్టిస్తోందన్నారు. పార్టీలోవ్యతిరేకతను తట్టుకోలేకనే కేటిఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారని చెప్పారు. దళిత బందులో 30% వాటా తీసుకున్న ఎమ్మెల్యేలకు టికెట్లు ఎలా కేటాయిస్తారని ఇందులో ముఖ్యమంత్రి వాటా ఎంత ఉందో తెల్చాలన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్లు, రైతులు పేదలవుతున్నారని తెలిపారు. వైన్ షాపుల టెండర్లలో బిఆర్ఎస్ మార్కెటింగ్ చేసే దౌర్భాగ్య పరిస్థితికి వచ్చిందన్నారు. వైన్ షాపుల మీద గతంలో 75 వేల కోట్లు సంపాదిస్తే ఈ సారి లక్ష కోట్లు టార్గెట్ పెట్టుకుని దోచుకుంటుందన్నారు. ఆచరణలోఅమలు కాని హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కెసిఆర్ లాంటి దౌర్భాగ్య ముఖ్యమంత్రిదేశంలోనే లేడన్నారు. బిజెపి దేశ ప్రజలు చంద్రయాన్ విజయవంతమైన సంతోషంలో ఉంటే కెసిఆర్ కుటుంబం చంద్రయాన్‌లో రియల్ ఎస్టేట్ భాగందా గురించి ఆలోచిస్తుందన్నారు. రాష్ట్రంలో దనార్జనే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణలో రాక్షస రాజ్యాన్ని తరిమికొట్టి రామరాజ్యం కోసం ప్రజలు నడుం బిగించాలని కోరారు. బిజెపి చెపట్టిన ప్రవాస్ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందని పేర్కొన్నారు.కిషన్ రెడ్డి పార్టీ కమిట్మెంట్‌పై పనిచేసే కార్యకర్తఅని ఆయన నేతృత్వంలో కలిసికట్టుగా పనిచేసే బిజెపిని అధికారంలోకి తేస్తామన్నారు. ముఖ్యమంత్రి కావాలన్న కోరిక నాకు లేదని అలా అనుకోవడం మూర్ఖత్వమేనని మాట్లాడారు. బిజెపిలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవని కేంద్ర కమిటి నిర్ణయం మేరకే నడుచుకుంటామన్నారు. ముస్లింల వెనుకబాటుకు కారణం ఎంఎం పార్టీ అని ఆ పార్టీ రాష్ట్రంలో ఏడు సీట్లకే పరిమితమన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అస్సాం ఎమ్మెల్యే హెంగ్ తాక్రేయ, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ,ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపుబాలరాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- జిల్లాలో 1,38,135 మందికి పింఛన్లు అందిస్తున్నాం
- రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రభాతవార్త:** పేద ప్రజలు సంతోషంగా ఉండాలని, దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీడీ టేకేదారులకు నూతన పింఛన్లు, దివ్యాంగుల ఆసరా పింఛన్ల పెంపు పంపిణీ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సగౌరవంతో బ్రతకాలని దివ్యాంగులను అక్కున చేర్చుకుని రూ.4016లను, బీడీ టేకే దారులకు రూ.2016 పింఛన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని 15 మండలాలు, 5 మున్సిపాలిటీలలో 1,38,135 మందికి పింఛన్లను అందించగా , అందులో 23641 దివ్యాంగులు, 40 మంది బీడీ టేకే దారులు ఉన్నారన్నారు. ఒక్క కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనే 6433 మంది దివ్యాంగులకు రూ.4016 చొప్పున రూ.2,58,34,928, 10 మంది బీడీటేకే దారులకు రూ.2016 చొప్పున రూ.20160లను పింఛన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఒ శ్రీలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, ఎంపీపీలు తిప్పరి లక్ష్మయ్య, జడ్పిటిసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై వెంటనే కేసులు నమోదు చేయాలి

మొదటి పేజీ తరువాయి..

వెంటనే కేసులు నమోదు చేయడం ద్వారా సైబర్ నేరాల ద్వారా తస్కరించబడిన డబ్బుల లావాదేవీలను నిలుపుదల చేసి బాధితులకు అందజేసే అవకాశం ఉంటుందని చెప్పారు. శనివారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో కకమిషనరేట్ పోలీసుల నెలవారి నేరసమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బారాయుడు మాట్లాడుతూ.. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో గస్తీని ముమ్మరం చేయాలని చెప్పారు. శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి సమాచారం అందిన సత్వరం స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సేవలందించాలని తెలిపారు. పనిచేయని సీసీ కెమెరాలకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని చెప్పారు. ప్రధానంగా ప్రధాన కూడళ్ళల్లోని కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సీసీ కెమెరాల పనితీరును సమీక్షించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడినవారిని సంబంధిత అధికారుల ఎదుట బైండ్ ఓవర్ చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా నమోదైన కేసులు పరిష్కరించబడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసుల పరిష్కారం కోసం ఇరువర్గాలను సంప్రదించాలని తెలిపారు. కొన్ని సున్నితమైన కేసుల నమోదు విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈనెలలో కమిషనరేట్ వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను పలువురు పోలీస్ సిబ్బంది, సిసిఎస్‌కు చెందిన కానిస్టేబుళ్లు గొర్రె తిరుపతి, టికనకరాజు, లేక్ అవుటన పోస్ట్‌కి చెందిన కానిస్టేబుల్ దరిపెల్లి సారయ్య, హోంగార్డ్ ఆంజనేయులు, ట్రాఫిక్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ గయాసొద్దీన్, కానిస్టేబుల్ హరికేశవ్‌లను అభినందించి వారికి నగదు రివార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ఎ.లక్ష్మీనారాయణ(శాంతి, భద్రతలు), సి.రాజు(పరిపాలన), ట్రైనీ ఐపిఎస్ అధికారి గీత్ మహేష్ బాబా సాహెబ్, ఎసిపిలు నరేందర్, కరుణాకర్‌రావు, విజయ్‌కుమార్, సర్వర్, శ్రీనివాస్, సి.ప్రతాప్, కాశయ్య, జీవన్‌రెడ్డి, మాధవి‌, ఎస్సిబి ఓ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా లైన్ పేదలు, హిందుత్వమే

- బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ గ్రాఫ్ పెంచే కుట్ర
- కేసీఆర్ గుప్పిట్లో మీడియా సంస్థలు
- రాబోయే ఎన్నికల్లో బీజేపీ వార్తలు రాకుండా కుట్ర చేస్తున్నడు
- సోషల్ మీడియా ద్వారా జనంలోకి వెళదాం
- కేసీఆర్ మోసాలను ఎప్పటికప్పుడు ఎండగట్టండి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎంపీగా గెలిపించిన ప్రజలంతా నాకు పేదల సమస్యలపై పోరాడాలని, హిందుత్వాన్ని జనంలోకి తీసుకెళ్లాలని లైన్ ఇచ్చారని, నాలుగేళ్లుగా ఏనాడూ మీరిచ్చిన లైన్ తప్పలేదని, పార్లమెంట్‌లో కూడా హిందుత్వ అంశాన్ని ప్రస్తావించేందుకు నేను వెనుకాడలేదని, నేడు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ బలపడటానికి మీరిచ్చిన లైనే కారణమని, చివరి క్షణం వరకు ఈ లైన్ తప్పే ప్రసక్తే లేదు అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఉద్ఘాటించారు. శనివారం కరీంనగర్‌లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సోషల్ మీడియా వాలంటీర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి సంజయ్‌తో పాటు అసోం ఎమ్మెల్యే దిగంత కలిత, పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, మధుకర్, వెంకటరమణ, బోయినిపల్లి ప్రవీణ్‌రావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గురించి ప్రజల్లో చర్చనే జరగడం లేదని చెప్పారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయని అన్నారు. బీజేపీ గ్రాఫ్‌ను తగ్గించేందుకు ముఖ్యమంత్రి కేసీఆరే కాంగ్రెస్ గ్రాఫ్‌ను పెంచే కుట్రకు తెరదీశారన్నారు. అందులో భాగంగా కొంతమందితో కలిసి నాపైన అవినీతి ఆరోపణలు చేయడం ద్వారా బీజేపీ గ్రాఫ్‌ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. గ్రానైట్ సంస్థల వద్ద డబ్బులు తీసుకున్నానని, వేల కోట్లు సంపాదించాననే ఆరోపణలు అందులో భాగమేనన్నారు. తాను గ్రానైట్ సంస్థల అక్రమాలపై కేంద్రానికి ఫిర్యాదు చేయడంతోనే ఈడీ విచారణ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ గుప్పిట్లోనే చాలా మీడియా సంస్థలు ఉన్నాయని, వాస్తవాలు బయటకు రాకుండా, బీజేపీ వార్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ తన నిజాయితీ, నిబద్ధతను కాపాడుతోంది సోషల్ మీడియానే అని చెప్పారు. ఎన్నికలొస్తున్న నేపథ్యంలో బీజేపీ వార్తలు రాకుండా కేసీఆర్ చేసే ప్రమాదముందన్నారు. అయినప్పటికీ భయపడే ప్రసక్తే లేదని, సోషల్ మీడియా ఆయుధంగా జనంలోకి వెళతామన్నారు. ఎన్నికల వరకు సోషల్ మీడియా మరింత అప్రమత్తంగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు మోదీ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత హామీలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. ఈసారి బీజేపీని అధికారంలోకి తీసుకురాలేకపోతే బీజేపీ కార్యకర్తలను బతకనీయమని, బెంగాల్‌లో మాదిరిగా అరాచకాలు సృష్టిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలొస్తున్నందున రాబోయే రోజుల్లో కేసీఆర్ మరిన్ని కుట్రలు, దాడులకు తెరదీసే అవకాశముందని, అప్రమత్తంగా ఉంటూ కేసీఆర్ మోసాలను, కుట్రలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. తాను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే పర్యటిస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా కొట్లాడతానని చెప్పారు. అంతకుముందు అసోం ఎమ్మెల్యే దిగంత కలిత, పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కన్వీనర్ వెంకట రమణ మాట్లాడుతూ..వాలంటీర్లకు దిశానిర్దేశం చేశారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వ జ్రోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా ప్రభుత్వం ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటేందుకు వృక్షార్చన కార్యక్రమం చేపట్టిందని దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో రెండున్నర లక్షల మొక్కలు నాటుతున్నామని ఆయన తెలిపారు. సిరిపురం గ్రామంలోని పార్వతిబ్యారేజీ సమీపంలో ఏర్పాటు చేసిన సంపద వనంలో 3వేలకు పైగా మొక్కలను నాటుతున్నామని వీటి సంరక్షణ బాధ్యత సంబంధిత అధికారులతో పాటు స్థానిక ప్రజలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించటానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. పర్యవరణ సమతుల్యతకోసం పచ్చదనం పెంపొందించటానికి ప్రభుత్వం హరితహారం, పల్లె ప్రకృతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు సంపద వనాలపేరుతో పలు కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల జీవన ప్రమాణాలు పెంచేవిధంగా కృషిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీవో హనుమానాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీదర్, జిల్లా అటవీఅధికారి శివయ్య, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిడివో రమేష్, తాహసీల్దార్ రాజయ్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డీఎస్పీ రవీంద్రరెడ్డి**

**-నేరాల నియంత్రణకై ప్రత్యేక తనిఖీలు**

**-78ద్విచక్రవాహనాలు, 2ఆటోలు, 2ట్రాక్టర్లు, 20లీటర్ల గుడుంబా పట్టివేత**

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో తిరిగే అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియం త్రణకై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు మెట్పల్లి డీఎస్పీ రవీంద్రరెడ్డి అన్నారు. నేరాలను అదుపు చేసేందుకు పట్టణంలోని నక్కలగుట్ట ప్రాంతంల శనివారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో 78ద్విచక్రవాహనాలు, 2ట్రాక్టర్లు, 2ఆటోలతో పాటూ 20లీటర్ల గుడుంబాను పట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి పట్టణంలో, గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కానీ, నేరస్తులు గానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం తెలుస్తుందనా న్నారు. తమ కాలనీల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తిరిగే 100ఫోన్ చేసిన సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారిని గోప్యంగా ఉంచుతామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, గంజాయి, గుడుంబా రవాణా, విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. తనిఖీల ద్వారా నేరాల నియంత్రణ, ప్రజలకు రక్షణ కల్పించగలుగుతామన్నారు. ఆపరేషన్ చముద్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు రాత్రి 11గంటలు దాటిన తర్వాత యువకులు బయటకు



వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యువకుల తల్లిదండ్రులు రాత్రి 9గంటల తర్వాత బయటకు రాకుండా చూసుకోవాలని, వారి కదలికలను గమనించాలన్నారు. యువత గుట్కా, గంజాయి, సిగరేట్ల వంటి వాటికి బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పట్టణ ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాల నియ ంత్రణకు తోడ్పాటునందించిన వారవుతా రన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ ప్రవీణ్కుమార్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి, మల్లాపూర్ ఎస్సైలు కిరణ్కుమార్, పి.కిరణ్కుమార్, చిరంజీవి, నవీన్కుమార్లతో పాటూ ఏఎస్సైలు, కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కాలువలో పడి హైడ్ కానిస్టేబుల్ గల్లంతు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

దిగువ మానేరు అనుకొని ఉన్న కాకతీయ కాలువలో ఓ కానిస్టేబుల్ గల్లంతయ్యాడు.తిమ్మాపూర్ సీఐ ఇంద్రాసేనారెడ్డి కథనం మేరకు తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన హైడ్ కానిస్టేబుల్ దుండే మల్లయ్య 50 శుక్రవారం సాయంత్రం కాకతీయ కాలువ హైడ్ రెగ్యులేటర్ వద్దకు వెళ్లాడు.కాలువలో చేతులు కడుక్కునేందుకు మెట్ల నుంచి దిగాడు.చేతులు కడుక్కునే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు.స్థానికులు గమనించి అతన్ని కాపాడేందుకు తాడు వేసినప్పటికి సమయానికి అందుకోకపోవడంతో పాటు కాలువలో నీటిప్రవాహం ఉదృతంగా ఉండటంతో కొట్టుకుపోయాడు.మల్లయ్య కరీంనగర్ భగత్నగర్ లో నివాసం ఉంటూ హైడ్ కానిస్టేబుల్గా పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్నాడు.గతంలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు,మాజీ మంత్రి ఈటల రాజేందర్ వద్ద గన్ మెన్ గా పని చేశాడు.

## శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో మాక్ అసెంబ్లీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కును వివరిస్తూ రాజ్యాంగ పరంగా నిర్వహించే అసెంబ్లీపై అవగాహన కొరకు మాక్ అసెంబ్లీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పా ండెంట్ శేఖర్రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రోగ్రాంలో భాగంగా స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు విద్యార్థులు వ్యవహరించి అసెంబ్లీ నిర్వాహణపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లలకు విద్యతో పాటూ అన్ని రంగాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెల రెండు పర్యాయాలు విద్యార్థులకు అవగాహనపై పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత, నిర్వాహకులు ముసిపట్ల రాజేందర్, ఉపన్యాసకులు లక్ష్మీనారాయణలతో పాటూ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏర్పాట్లను పరిశీలించిన జీఎం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వారి ఆధ్వర్యంలో ఆదివారం అల్లూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లను జీఎం ఎల్వి.సూర్యనారాయణ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఓటుజీఎం అబ్దుల్ సలీం, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎం సివిల్ ధనుంజయ, సెక్టార్ 3 డిస్పెన్సరీ సూపరింటెండెంట్డ డాక్టర్ మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఈఈ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, జెఇ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

## కమాన్పూర్ లో వజ్రోత్సవ కోటి వృక్షార్చన

కమాన్పూర్-ప్రభాతవార్త



కమాన్పూర్ మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా గుండారం గ్రామ పంచాయతీ పరిధిలో గల సబ్స్టేషన్ వద్ద ఎంపీపీ రాచకొండ లక్ష్మి రవి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల ఓదెలు,ఎంపీడీఓ, ఎంపీఓ, ఏపీఓ, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం 2023-24లో మిగిలిన సీట్ల ప్రవేశానికి విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల శనివారం తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎస్సీ-3 సీట్లు, మైనార్టీ-1, ఎస్సీ-సి గ్రూపులో -1. ఓసిలో-1 సీటు, బైపీసీ గ్రూపులో ఓసిలో-1 సీటు ఖాళీ ఉన్నట్లు వివరించారు. ప్రవేశం కోరుకునే విద్యార్థులు 2022-23లో 10వ తరగతి ఉత్తీర్ణులయి ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 10వ తరగతి జీపీఏ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తు కోరకు అభ్యర్థులు నర్మాల గురుకుల పాఠశాల కార్యాలయం నందు సంప్రదించవల్సిందిగా పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## దొంగతనం కేసులో పరారీలో ఉన్న వ్యక్తి అరెస్టు

మల్యాల,ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆరు నెలల క్రితం అంజన్న ఆలయంలో చొరబడి దోపిడికి పాల్పడిన ఘటనలో పరారీలో ఉన్న మరో నిందితుడిని మల్యాల పోలీసులు పట్టుకున్నారు.దోపిడికి పాల్పడ్డ ఘటనలో మొత్తం 8 మంది ఉండగా అందులో ఇప్పటికే ఏడుగురిని అరెస్టు చేశామని,పరారీలో ఉన్న మరొక నిందితుడు శనివారం రోజు పట్టుకున్నట్లు ఎస్సై తీగల అశోక్ తెలిపారు.ఈ మేరకు కర్ణాటక రాష్ట్రం బీదర్కు చెందిన విక్రమ్ యాదవ్ను అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్సై వివరించారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్యాల,ప్రభాతవార్త :



కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని రాజారం వద్ద శనివారం గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పదంగా పడి ఉండగా స్థానికులు మల్యాల పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు మల్యాల ఎస్సై తీగల అశోక్ సంఘటన స్థలానికి వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని వెంటనే 108లో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ వ్యక్తి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.సదరు వ్యక్తి సుమారు 50 నుండి 55 సంవత్సరాలు వయసు కలిగి ఉంటాడని,ఇతని వద్ద పేరు వివరాలు లభించలేదని, మృతదేహాన్ని జగిత్యాల ఆసుపత్రి మార్చురిలో భద్రపరచడం జరిగిందని ఇతనికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు వెంటనే మల్యాల పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## దొంతనం కేసులో ఆంధ్రా యువకుడి అరెస్టు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



దొంగతనం కేసులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన తెలగొర్ల గోపాలకృష్ణను ఎల్ యం డి పోలీసులు అరెస్టు చేశారు.ఎస్సై ప్రమోద్రెడ్డి ని తెలిపిన వివరాల ప్రకారం..గోపాలకృష్ణ ఆర్మీ ఉద్యోగ నిమిత్తం కోచింగ్ తీసుకునేందుకు కొన్ని నెలల క్రితం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీకి వచ్చాడు.ఇక్కడ ఒక శిక్షణ కేంద్రంకు వచ్చి శిక్షణ తీసుకున్నాడు.ఉద్యోగం రాకపోవడంతో విలాసలకు అలవాటు పడి,సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడు .తిమ్మాపూర్ మండలంలోని మహాత్మనగర్లో ఈ నెల 17వ తేదిన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఒక ఇంటి తాళం పగుల గొట్టి బీరువాలో ఉన్న నగదును,బంగారు ఆభరణాలతో పాటు, ఆధార్కార్డు,పానుకార్డు ఏటీఎంకార్డు లైసెన్స్లు దొంగిలించి అదే ఇంట్లో ఉన్నఒక బ్యాగులో వేసుకొని వెల్లాడు.కరీంనగర్ కు వెళ్తూ వెళ్తూ కెనాల్ లో ఆధార్కార్డు ఏటీఎం ఇతర కార్డులను పారవేసి కరీంనగర్కు వెళ్లి అక్కడి నుండి హైదరాబాద్కు తిరిగి హైదరాబాద్ నుంచి గుంటూర్ కు బస్సులో వెళ్ళి దొంగిలించిన సొమ్ములో నుండి 20 వేల నగదును నిందితుడు అతని మామయ్యకు ఇచ్చి బంగారు అభరణాలను ఫెడ్ బ్యాంక్లో డబ్బులతో దొంగతనం చేసిన డబ్బుల నుండి 20వేలు విలాసలకు ఖర్చు చేశాడు.తిరిగి ఎప్పటి లాగే కరీంనగర్ వస్తూ అలుగునూర్ , వద్ద బస్సు దిగగా శనివారం ఎల్ యం డీ పోలీసులు పట్టుకున్నారు.నిందితుని నుంచి దొంగతనంనకు సంబందించిన 40 వేల నగదును స్వాదీనపరుచుకొని రిమాండ్కు పంపినారు.నిందితుని పట్టుకోవడంలో సీసీఎస్ మధుకర్ రెడ్డి,సిబ్బంది,ఎల్ ఎం యం డీ పోలీసులు కీలక పాత్ర పోషించారు.ఈ సమావేశంలో ఎల్యండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి,సీసీఎస్ఏమధుకర్రెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

# రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుంది

**ఎమ్మెల్యే మదన్ ఎర్వర్**

కోరుట్ల, ప్రభాతవార్త



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ అధికారంలోకి వస్తుందని మహారాష్ట్ర యావత్ మాల్ ఎమైల్యే మదన్ ఎర్వర్ అన్నారు. పట్టణంలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇస్టా హోటల్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, ఎమైల్యేలు ఇచ్చిన హామీలను మరిచి, కొడుకులకు పట్టాలు కట్టాలన్న ఉత్సాహంలో ఉన్నారన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని ఇచ్చిన హామీలను డబుల్‌బెడ్ రూంలు, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం కానీ ఇప్పటి వరకు నెరవేర్చకుండా మాయమాటలు చెబుతూ కాలం గడుపుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు ఎమైల్యేగా గెలువాలంటే కార్యకర్తలే కీలకమని, కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఘన విజయం సాధించబోతున్నారన్నారు. కరోనా సమయంలో ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందించామన్నారు. మోదీ హయంలో ఎయిర్‌పోర్ట్స్, రైల్వే స్టేషన్‌లు, జలమార్గాలు ఎంతో అభివృద్ధి చెందాయని, భారతదేశంలో డిజిటల్ పేమెంట్స్ లో ముందుకు సాగుతుందన్నారు. కరోనా సమయంలో 140కోట్ల ప్రజలకు 220కోట్ల డోసులను అందించి ప్రపంచంలో రికార్డు సాధించారన్నారు. రానున్న రోజుల్లో మోదీ హయంలో భారత్ విశ్వగురువుగా మారు తుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ చెట్‌పల్లి సుఖేందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, సాంబారు ప్రభాకర్, సునీతావెంకట్, పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, పార్లమెంట్ కోకన్వీనర్ సదాశివ్, జిల్లా కార్యదర్శి యాదగిరి బాబు, నాయులు తిరుమలవాసు, సుదవేణి మహేష్, పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజమురళి, బింగి వెంకటేష్, పీసరి అనీల్, కలాల సాయిచంద్, గోనెల రాజశేఖర్, నవీన్, సాయికుమార్, లవన్, రమణ, బీజేపీ, బీజేవైయం కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ర్యాలీ


ఎమైల్యే ప్రవాస్ యోజన కార్యక్రమ ముగింపు సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ మహారాష్ట్ర



యావత్మల్ ఎమైల్యే మదన్ ఎర్వర్ కోరుట్ల నియోజకవర్గానికి రావడం సంతోషంగా ఉందన్నారు. గత వారం రోజుల నుండి కోరుట్ల నియోజకవర్గంలోని బీజేపీ నాయకులను ఉత్తేజ పరిచారన్నారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఎమైల్యేకు వీడ్కోలు పలికేందుకు గానూ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.

## కోటి మొక్కల వృక్షార్చన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వ అదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వరస్వామి అలయ అవరణలో గ్రామ పంచాయతీ అధ్వర్యంలో 1000 మొక్కలు నాటారు. కోటి మొక్కల వృక్షార్చనకు ముఖ్యఅతిధిలుగా హాజరైనా డి.ఎస్.పి రవీంధర్‌రెడ్డి,సి.ఐ ప్రవీణ్ కుమార్,ఎస్.ఐ కిరణ్ కుమార్‌లు మొక్కలు నాటి అనంతరం వెంకటేశ్వరస్వామి అలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్, డిఎల్‌పిఓ శంకర్,ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీఓ నీరజ,సర్పంచ్ తోట శారదలింగారెడ్డి,ఉపసర్పంచ్ ముస్తాఫా,కార్యదర్శి నరేష్,అలయ చైర్మెన్ కటుకం రాజేష్,తదితరులు పాల్గొన్నారు.మండలంలో అయా గ్రామాల్లో జాతీయ జెండా ఎగురవేసి గ్రామ ంచాయతీ పాలకవర్గం వెయ్యి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు,ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

## పలు పనులకు శంకుస్థాపన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజవర్గని అభివృద్ధి చేయాడమే లక్ష్యం అన్నారు. మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు పలు పనులకు శంకుస్థాపన శనివారం చేశారు. ఈ మేరకు జోగిన్‌పల్లి నుండి కల్లూర్ బీట్ రోడ్డు నిర్మిణా పనులకు కోటి రూపాయాల వ్యయంతో పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా గ్రామాలు అభివృద్ధి చేయాడమే లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,సర్పంచుల పోరం జిల్లా అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,సర్పంచ్ దుంపల నర్స రాజనర్స య్య,ఉపసర్పంచ్ బద్దం తిరుపతి,అయాగ్రామాల సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి,వనంతడుపుల అంజయ్య,ఎంపీటీసీ మాధురిగోపాల్, పీఏసీఎస్ చైర్మెన్ అయిలేని జగన్‌మోహన్‌రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక షష్టి పూర్తి మహోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ మాతాలయంలో సామూహిక షష్టి పూర్తి మహోత్సవ కార ్యక్రమం అర్చకులు పాలెపు రాముశర్మ వైధిక నిర్వాహణలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యాహవచనం, నవగ్రహ స్థాపన, భద్ర మండల రచన, ప్రధాన కలశ స్థాపన నిర్వహించి మృత్యుంజయ హోమం జరిపించారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమైల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొని సంఘ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొత్త సుధీర్, నీలి కాశీనాథం, పడిగెల శ్రీనివాస్, పడిగెల పవన్, కొత్త రాజు, చక్కరి వెంకటేశ్వర్లు, కూరగాయల శ్రీహరి, పొద్దుటూరి జలేందర్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



మహిళా సాధికారత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా లయన్స్ క్లబ్ కోటి నవదుర్గా అధ్యక్షులు వనపర్తి రమ్య, కార్యదర్శి కుందారపు ప్రేమలత, కోశాధికారి కొండబత్తిని రాధిక, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శ, కోశాధికారులు వనపర్తి చంద్రమోహన్, కుందారపు మహేందర్, కొండబత్తిని కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సాయి జీనియర్ హైస్కూల్‌లో గ్రీన్ డే ఉత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో సాయి జీనియస్ పాఠశాలలో శనివార ం గ్రీన్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అంతా గ్రీన్ మ్యాట్, గ్రీన్ బెలూన్స్‌తో అలంకరించగా, విద్యార్థులు గ్రీన్ కలర్ దుస్తువులు ధరించి, విద్యార్థుల వేశాధారణ ఆకట్టుకున్నాయి. ఈ సందర ్భంగా పాఠశాల కరస్పా ండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ గ్రీన్ డే మావన జీవన వికాసానికి చెట్ల పెంపకం చాల ముఖ్యమని, పచ్చదనం ప్రగతి వికాసానికి తోడ్పాటు అందిస్తాయన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఆపల్ చౌకి సుధ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెన్నమనేనికి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

కథలాపూర్, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ రంగ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుగా ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రొఫెసర్, వేములవాడ ఎమైల్యే రమేష్‌బాబును ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. కాగా ఆయనను హైదరాబాద్‌లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో కథలాపూర్ మండల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు, నాయకులు నాగేశ్వర్‌రావు, కిరణ్‌రావు, సోమ దేవేందర్, రఫీ, శంకర్, అంజయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సవం ఇంటర్మీడియట్ సీహెచ్‌సీ, ఎంఈసీ మొదటి సంవత్సరంలో సీఈసీలో ఎస్సీ-8, బీసీ-1, మైనార్టీ-1, ఓసీ-1, ఎంఈసీలో ఎస్సీ-27, ఎస్టీ-2, బీసీ-2, మైనార్టీ-1, ఓసీ-1ఖాళీల భర్తీ కొరకు స్పాట్ అడ్మిషన్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందన్నారు. ఈ నెల 28న కౌన్సిలింగ్ కోరుట్ల టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలికల జూనియర్ ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నామని, అర్హత గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో కళాశాలలో హాజరుకావాలని ప్రిన్సిపాల్ బండి బాబు తెలిపారు.

---

# యావర్ రోడ్డుతో ఓట్ల రాజకీయాలు

**-ఓట్ల కోసమే యావర్‌రోడ్డు విస్తరణ జపం**
**-పెరుగుతున్న ట్రాఫిక్**
**-విస్తరణకు నోచుకోని యావర్ రోడ్డు**
**-పెరుగుతున్న ప్రమాదాలు**
**-పట్టించుకోని పాలకులు**
**-ఎన్నికలు వచ్చాయంటేనే విస్తరణ హామీలు**
**-బిజేపీ రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాలలోని యావర్ రోడ్డు విస్తరణ పనులపై ఎవరికి చిత్తశుద్ది లేదని కేవలం ఎన్నికల్లో ఓట్ల కోసం చేసే జపంగా మార్చేశారని బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీంధర్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముదిగంటి రవీంధర్‌రెడ్డి మాట్లాడారు.జగిత్యాల మున్సి పాలిటీ 1952లో ఏర్పాటై శరవేగంగా అభివృద్ధి చెందుతూ గ్రేడ్ 3 మున్సిపల్ నుంచి గ్రేడ్ 1గా ఎదిగిందన్నారు.అయినా ఏండ్ల నుంచి యావర్ రోడ్డు విస్తరణ కేవలం మాటలకే పరిమితమైంది.కొత్త బస్టాండ్ ఆర్డీవో ఆఫీస్,ఎమ్మార్వో ఆఫీస్ కోర్టు ముఖ్యమైనటువంటి గవర్నమెంట్ స్థలాలు ఉన్నాయి వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని 1989లో ఇచ్చినటువంటి జీవోలు రోడ్డు వెడల్పు చేయాలని స్పష్టంగా ఉంది అన్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అధికారంలోకి వస్తే విస్తరణ చేస్తామని ప్రకటిస్తూ దశాబ్దాలుగా ప్రజలను వంచిస్తూ వస్తున్నారన్నారు.రాష్ట్ర ఏర్పాటు తదుపరి జిల్లాల విస్తరణలో జగిత్యాల జిల్లాగా మారిందన్నారు.అదే తరహాలో రోజురోజుకు జగిత్యాల జిల్లాకు వచ్చే వారితో పట్టణ రోడ్లపై ఒత్తిడి పెరిగి ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయన్నారు.గతంలో జీవన్‌రెడ్డి రోడ్డు భవనాల శాఖ మంత్రిగా పనిచేశారని,గత 30 ఏండ్ల నుంచి ఏ నాయకుడు రోడ్డు వెడల్పు చేయలేదని,అలాగే ప్రమాదాలు పెరుగుతున్నాయని ప్రధానంగా యావర్‌రోడ్డుపై ఒత్తిడి పెరుగుతోందన్నారు.1989లోని మాస్టర్ ప్లాన్‌లోనే యావర్‌రోడ్డు విస్తరణపై క్లారిటీ ఉందని,ఆనాటి నుంచి నేటి వరకు పాలకులు యావర్‌రోడ్డు విస్తరణ రోడ్డును వంద ఫీట్ల విస్తరణతో కేవలం 212 మందికి నష్టం వాటిల్లుతుందని ముదుగంటి రవీంధర్‌రెడ్డి చెప్పారు.ఇందులో చాలామందికి పాక్షికంగా నష్టం జరుగుతుండగా కేవలం 20 నుంచి 25 మందికి పూర్తిగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. యావర్‌రోడ్డులో ముఖ్యమైన సెంటర్లు ఉన్నాయని చెప్పారు.పాలకులు ప్రభుత్వ కార్యాలయాల్లోని గోడలను మాత్రమే వెనక్కు జరిపి యావర్‌రోడ్డు విస్తరణను మానేశారు.గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే యావర్‌రోడ్డు విస్తరణ చేపడతామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రకటించాడని అలాగే 2017 నవంబర్ నెలలో జగిత్యాలకు వచ్చిన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కెటిఆర్ కూడా హామీ ఇచ్చారని ఇప్పటికీ విస్తరణ పనఉల జాడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణ సుందరీకరణ పేరిట లక్షల రూపాయల ఖర్చు చేస్తున్నారని యావర్‌రోడ్డు విస్తరణ ఆవశ్యకతను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదుగంటి రవీంధర్‌రెడ్డి కోరారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గెలిచిన వంద రోజుల్లోనే యావర్‌రోడ్డు విస్తరణ పనులను ఎన్నికల వాగ్దానంగా మార్చకుండా విస్తరణపై దృష్టి సాధించాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ స్పందించాలని మళ్లీ ఎన్నికలు దగ్గరకొస్తున్నాయని యావర్‌రోడ్డును ఎన్నికల వాగ్దానంగా మిగిల్చారు అలాగే పట్టణంలో ఉన్నటువంటి పాత బస్టాండ్,మున్సిపల్ కాంప్లెక్స్ అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చి మరిచారన్నారు.కేవలం ప్రభుత్వ కార్యాలయంలో గోడలు జరిపి చేతులు దులుపుకున్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులతో విద్యుత్ దీపాలు,పెట్టి పట్టణ సుందరీకరణ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.జగిత్యాల పట్టణ మున్సిపాలిటీలో అనేకమైనవంటి అవినీతి జరిగిందన్నారు.గతంలో మేము అనేకసార్లు ఉద్యమించామన్నారు.ఎమ్మెల్యే డా.సంజయ్‌కమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలు కేవలం ఎలక్షన్ డబ్బులు విషయం ఎవరి ఎన్ని కోట్లు ఖర్చు పెట్టారని మాత్రమే ఒకరి మీద ఒకరు ప్రెస్‌మీట్ పెట్టారు.వారికి ప్రజాసమస్యల మీద అవసరం లేదా అని ప్రశ్నించారు.ప్రజల సమస్యలు గాలికి వదిలేసారన్నారు.నిజమైన కులవృత్తులు చేసే వారికి బిసి బంధు అందలేదని,రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ది చెబుతారని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఎసిఎస్ రాజు,సిపెల్లి రవీంధర్,లింగంపేట శ్రీనివాస్,అల్లాల భగవంతు రావు,చీటి చంద్రశేఖర్‌రావు,కౌన్సిలర్ గుర్రం రాము, లక్ష్మారెడ్డి,కిషోర్‌సింగ్,బడే శంకర్,విద్య ఠాగూర్, నారాయణరెడ్డి, ఎడ్మాల వెంకటరాజాం,బాశెట్టి ప్రభాకర్,తుమ్మల గంగారాం,వేముల సునీల్, గోరికర్ మహేంధర్,భారత్ మారుతి, మహేంధర్,అజయ్,రాజు,శ్రీను,భూమయ్య,జ్ఞానేశ్వర్,సతీష్ సత్యం,సాయి,కోల రాజ్‌కుమార్, అశోక్, సంతోష్,నారపాక ప్రభాకర్,అనిల్, జలేంధర్,మహేంధర్,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యవసాయ రంగ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుగా (అడ్వయిజర్ టు గవర్నమెంట్ ఆన్ అగ్రికల్చర్ అఫైర్స్) ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త,ప్రొఫెసర్,వేములవాడ ఎమ్మెల్యే డా.చెన్నమనేని రమేష్ బాబును ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నియమించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే వెంట మాజీ మార్కెట్ చైర్మన్ లోకబాపురెడ్డి, స్టేట్ టెక్స్ బ్ జ్ చైర్మన్ గూడూరు ప్రవీణ్,మాజీ జెడ్పిటిసి శ్రీకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీభీమ్‌రావు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీగా శ్రీభీమ్‌రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేయడం జరిగింది.

## పచ్చదనంతో పట్టణాలు, పల్లెలు కలకలలాడాలి

**- మున్సిపల్ చైర్మన్ తక్కెళ్లపల్లి రాజేశ్వర రావు**

జమ్మికుంట, ప్రభాతవార్త.

పచ్చదనంతో పట్టణాలు, పల్లెలు కలకలలాడాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒక్క రోజు ఒక కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కుల గూడెం శివారులో శనివారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానలు కురవాలన్న, ప్రాణవాయువు కావాలన్న పల్లెలలో పట్టణాల్లో పచ్చదనం అవసరమని, ప్రతీ ఒక్కరూ రాష్ట్రప్రభుత్వం శనివారం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని, ప్రతీ ఇంటికి ప్రభుత్వం సరఫరా చేసిన ఆరు మొక్కలు నాటు కోవాలని, వాటిని సంరక్షించి,



పచ్చదనం గ్రామాల్లో కొనసాగేలా సామాజిక కోణంతో చూడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శ్రీనివాస్, మెనేజర్ భూపాల్ రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి శ్రీకాంత్, సదానందం, కార్యాలయ సిబ్బంది, సిఎల్ఆర్‌పి, ఆర్‌పిలు తదితరులున్నారు.

# జగిత్యాల వార్త



## చంద్రయాన్-3 విజయవంతంపై భారీ ర్యాలీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



చంద్రయాన్–3 విజయవంతమైన సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం సామాజిక కార్యకర్త,యువ నాయకులు బింగి మనోజ్ కుమార్,ఎర్రోజ్ శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక అంగడి బజార్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో ఇస్రో శాస్త్రవేత్తలకు స్థలం అంటూ నినాదాలు చేశారు.అనంతరం హైస్కూల్లో విద్యార్థులతో మాట్లాడుతూ చంద్రయాన్–3 విజయంతో భారతదేశం అగ్రరాజ్యాలకు ఏ మాత్రం తీసిపోదని మన ఇస్రో శాస్త్రవేత్తలు నిరూపించారని అన్నారు.ప్రతి విద్యార్థి ఇప్పటినుంచి దేశ ప్రతిష్టను పెంపొందించే దిశగా అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రోజ్ శ్రీనివాస్‌చారి,కార్తీక్,మనోజ్,సాయి, శ్రీధర్,శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్‌గా మొగిలిపాలెంరమేష్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొగిలిపాలెం రమేష్‌ను బిఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా నియామక పత్రంని శనివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో కోటి వృక్షోత్సవం

మల్యాల,ప్రభాతవార్త :



భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోటి వృక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలంలో శనివారం తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మల్యాల పోలీస్‌స్టేషన్ దారిలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో సిఐ బిల్లా కోటేశ్వర్,మల్యాల ఎస్సై తీగల అశోక్,ఎంపిడివో వెంకటేశం,ఎంపివో వాసవి,పంచాయతీ కార్యదర్శి గుండేటి రవీంధర్,ఫారెస్టు బీట్ అధికారి నవీన్, మల్యాల ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్,మార్కెట్ కమిటీ ఉపాధ్యాక్షులు ఆసం శివకుమార్,వార్డు సభ్యులు శనిగారపు తిరుపతి తోపాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో పట్టణంలోని 12వ వార్డు అర్బన్ కాలనీలో కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాతతో కలిసి శనివారం మొక్కలు నాటారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ దశాబ్దం పూర్తి చేసుకున్న తరుణంలో వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమంను మున్సిపల్ అర్బన్‌లో ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా అత్యధికంగా పండ్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. అలాగే పండ్ల మొక్కలు విరివిగా పెంచి పట్టణ శివారుప్రాంతాల్లో కూడా మొక్కలు పెంచి తెలంగాణ హరితహారం తెలంగాణగా పేరు రావాలని ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ జగదీశ్వర్,



కౌన్సిలర్లు, ఆర్పిలు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

**-ఎంపిపి మారు సాయిరెడ్డి**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : మొక్కలతో పర్యావరణ పరిరక్షణ అని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన కార్యక్రమంలో శనివారం మండలంలోని మెట్లచిట్టాపూర్, జగ్గాసాగర్, కొనరావుపేట గ్రామాల్లో ఎంపి డిఒ భీమేష్‌రెడ్డితో పాటు స్థానిక సర్పంచ్‌లతో కలిసి మొక్కలను నాటి నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ భూభాగంలో పచ్చదనం ఉంటేనే వాతావరణ సమస్యలు దెబ్బతింటుందన్నారు. అలాగే మెట్లచిట్టాపూర్‌లో రూ. 8.80లక్షల నిధులతో ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బద్దం శేఖర్‌రెడ్డి, ముద్దం సుగుణ రాజేష్, కోరెపు శ్యామల మురళి, ఉపసర్పంచ్‌లు



రాజారపు భూమేశ్వర్, మండల కో ఆప్షన్ సభ్యుడు అనిరెడ్డి, మారుతిరెడ్డి, కార్యదర్శులు కీర్తి ప్రశాంత్, నవీన్‌కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తప్పనిసరిగా కళాశాలకు హజరయ్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : విద్యార్థులు తప్పనిసరిగా కళాశాలకు హజరయ్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలని మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రావుల వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిద ండ్రులతో సమావేశం జరిగింది. ఈ మేరకు తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతి గురించి, కళాశాల వసతుల గురించి హాజరు శాతం గురించి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈమేరకు కళాశాల ప్రిన్సిపాల్ రావుల వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ పిల్లలు తప్పనిసరిగా కళాశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు చూసుకోవాలని అలాగే సంబంధిత ఉపన్యాసకుడికి ఫోన్ ద్వారా హాజరును తెలుసుకోవాలని , ప్రతిరోజు సమతుల్యమైన ఆహారాన్ని సక్రమంగా అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా కళాశాలకు వచ్చే, పోయే సమయంలో విద్యార్థుల పట్ల కొందరు ఆకతాయిలు చెడు అలవాట్లకు, మాదకద్రవ్యాలకు అలవాటు చేసే ప్రమాదముందని తరుచు పిల్లల ప్రవర్తనను తల్లిదం డ్రులు గమనించాలని అలా ఏమైనా అనుమానం కనబడితే కళాశాలకు సమాచారం అందించి విద్యార్థులను సక్రమమైన మార్గంలో నడిచే విధంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ నిపుణులు నవీన్ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే పలు మార్గదర్శకాలను కూలంకుశంగా వివరించారు.

# ప్రభుత్వ కళాశాలకు జిల్లా సహాయక బృందం ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు టీ త్రాగడానికి, మినరల్ వాటర్ లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని పూర్వ విద్యార్థులు జగిత్యాల జిల్లా సహాయక బృందంకు సమాచారం అందించగా శనివారం రూ.5వేలను ఆర్థిక సాయంగా కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో సభ్యులు గంగుల శ్రీనివాస్, నత్తి రాము, బైరి రాజ్‌కుమార్, మినుగునరేష్, వేములవాడ నితిన్, మహేష్, గండికోట విక్రమ్, రాజు, రమేష్, ప్రిన్సిపాల్ ఖాలీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుడమి తల్లి పులకరించేలా కోటి మొక్కల వృక్షార్చన

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ఒక్కరోజు కోటి మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించగా ఇందులో భాగంగాఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు అన్నిగ్రామాల్లో పుడమి తల్లి పులకరించేలా కోటి మొక్కల వృక్షార్చన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గోధూర్ గ్రామంలో ఎంపిపి భీమేశ్వరి, స్థానిక సర్పంచ్ సోమ ప్రభాకర్, మండల కేంద్రంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు నేమూరి లత సత్యనారాయణ, వేములకుర్తి గ్రామంలో ఎంపిడిఒ ప్రభు, ఎస్ఐ ఉమాసాగర్, సర్పంచ్ సున్నం నవ్య శ్రీసత్యం ఒక్క రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ధర్మాసాగర్ కాలనీలో మినీ స్టేడియం చుట్టుగా 1000మొక్కలను నాటినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మని అంజయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు తిమ్మని రాములు, దేశెట్టి మమత రాజరెడ్డి, ఎపిఒ వినోద్, ఉపసర్పంచ్ రామిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ భవన నిర్మాణానికి భూమి పూజ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : మండల కేంద్రంలో హనుమాన్ ఆలయానికి ఎదురుగా ఉన్న గ్రామ పంచాయితీ ఖాళీ స్థలంలో నూతన గ్రామ పంచాయితీ నిర్మాణానికి శనివారం సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ భూమి పూజచేశారు. ఈ మేరకు సర్పంచ్ మాట్లాడుతూ 25లక్షల రూ.ల నిధులతో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. అంతకుముందు గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో పంచాయితీ కార్యదర్శి సాయినాథ్ ఆధ్వర్యంలో సర్పంచ్ లత గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పురె సర్పయ్య, వార్డు సభ్యులు గూడ నర్సారెడ్డి, శేఖర్,



అలిశెట్టి మోహన్, కనుక జగన్, తిమ్మని సరిత, నాయకులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, పంచాయితీ సిబ్బంది, రుక్మాజి, నాగరాజు, పిట్టల అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

# కంఫర్ట్ గ్రామర్ స్కూల్ లో నో బ్యాగ్ డే

కమాన్‌పూర్-ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసే ఉత్సవం, సైన్స్ ఎగ్జిబీషన్ నిర్వహించి ప్రదర్శించారు.పిల్లలు ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం సత్కరించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు అర్నకొండ వినయ్ కుమార్,కరస్పాండెంట్ శ్రీమతి సౌమ్య,ఉపాధ్యాయులు కమార్,శ్రీలత,భారతి,పర్విన్,అనూష పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేసిన తహశీల్దార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీలో అంగన్‌వాడీ టీచర్లకు, బూత్ స్థాయి అధికారులకు ఓటు నమోదు ప్రక్రియపై శనివారం తహసీల్దార్ లకావత్ వీరసింగ్ పలు సూచనలు చేశారు. ఈమేరకు తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో భాగంగా 18సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలనే విషయాన్ని యువతకు తెలియజేయాలని అంగన్‌వాడీ టీచర్లు తెలిపి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.

# వర్షకొండ విద్యార్థుల మాక్ పోలింగ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు శనివారం హెచ్ఎం గద్దం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల నాల్గవ శనివారం నో బ్యాగ్‌డేను పురస్కరించుకుని పాఠశాలలో క్విజ్, ప్రయోగాలు నిర్వహించడం, చారిత్రక ప్రదేశాలు ప్రభుత్వ కార్యాలయాలు సందర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణప్రసాద్, మురళి, ఇమ్మానుయేల్, ఇబ్రహీం, మమత, తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ స్వామి శోభ యాత్రను విజయవంతం చేయాలి

**పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు లగిశెట్టి శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలో నూలు పౌర్ణమి సందర్భంగా మార్కండేయ స్వామి శోభ యాత్రను పద్మశాలి కులబంధవులు పాల్గొని విజయవంతం చేయలని పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు లగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం పద్మశాలి సంఘం భవనంలో శోభ యత్రను కరపత్రలను అవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ శ్రావణ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నూలు పౌర్ణమి ఉత్స వాలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 31న నూలు పౌర్ణమి సందర్భంగా రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ(జంజిరములు ధరించుట) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 5గంటలకు మార్కండేయ స్వామి, 6గంటలకు అభిషేకం, నిత్యపూజ హారతి, 8గంటలకు మహాగణపతి, పూజ, పుణ్యాహావాచనం, నక్షత్ర, నవగ్రహ మార్కండేయ స్వామి యజ్ఞం, గాయత్రి యజ్ఞం జరపబడుతుందని అన్నారు. 11గంటలకు జంధ్యములు ధరించుట, రక్షాంబందనం, నిర్వహించుకొవడం జరుగుతుందని తెలిపారు. 11.45 మహా పూర్ణహుతి, నిర్వహించబడుతుంది, అనంతరం స్వామి తీర్థ ప్రసాదాలు వితరణ చేయబడుతుంది. సాయత్రం 4గంటల కు మార్కండేయ స్వామి శోభయాత్ర నిర్వహించడం జరగుతుందని అన్నారు. పట్టణ పద్మశాలి కుల బందవులు అందరు పాల్గొని విజయవంతం చేయలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్పర్స న్ జిందం కళ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, చక్రపాణి, పూర్ణచందర్, కాముని వనిత, గాజుల బాలయ్య, పత్తిపాక సురేష్ పాల్గొన్నారు.

## భరతమాతకు మణిహారం తెలంగాణ హరితహారం

**-మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



భరతమాతకు మణిహారం తెలంగాణ హరితహారం అని మున్సి పల్ చైర్పర్స న్ జిందం కళ అన్నారు. కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బైపాస్ రోడ్డు హరితహారంలో భాగంగా మొక్కలు నాటాడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్స న్ మాట్లాడుతూ నాడు సమైక్యాంధ్ర రాష్ట్రంలో తెలంగాణ ఎండిన వాగులు వంకలు చెరువుతో పచ్చని చెట్లు వానలు అరుదురుగా కనిపించేలా మొదువరిపాయిందని కాని తెలంగాణలో అకుపచ్చని వనాలును తలపించేలా వృక్ష సంపద గణనీయంగా పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, మున్సి పల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సి లర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పొటొ: 1 జిపిటి, 26,23. మహిళా సాధికరత దినోత్స వంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా సాధికరత దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మహిళా సాధికరత దినోత్స వం శనివారం గంబీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అప్పుడే మహిళల కీర్తిప్రతీష్టలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మహిళా సాధికరత దినోత్స వం పురస్కరించుకుని ఉమెన్ ఎంపవర్మెంట్ అంశంపై విద్యార్ధిని, విద్యార్థులకు పోస్టర్ గీయించి అధ్యాపకుల చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ పిట్ల దాసు, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ వాణి, అధ్యాపకులు కృష్ణమూర్తి, ధర్మపురిలతో పాటు విద్యార్ధిని, విద్యార్థులు బోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో మెగా హరితహారం

చందుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి మొక్కల నాటే కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టగా, చందుర్తి మండలంలో మెగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి, 19వేల మొక్కలు నాటినట్లు ఎంపిడిఓ రవీందర్ తెలిపారు. మండలంలో 20 గ్రామ పంచాయతీలో ఈ మొక్కలు నాటినట్లు తెలిపారు. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ప్రదీప్, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో ఆదివారం తలపెట్టిన ముస్లీం సమ్మెళనాన్ని విజయవంతం చేయాలని పలువురు మైనార్టీ యువకులు పిలుపునిచ్చారు. సమ్మెళన ఏర్పాట్లపై శనివారం మండల కేంద్రంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ముస్లీంలంతా ఐక్యంగా తరలివచ్చి ముస్లీంల హక్కుల సాధనకై గళం విప్పాలన్నారు. నిర్వహించతలపెట్టిన సమ్మెళనం ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదని, అన్ని పార్టీల వారు పాల్గొనవచ్చునని వివరించారు. ప్రభుత్వానికి వ్యతీరేకమని కొంత మంది దుష్పచారం చేయడం సరైంది కాదన్నారు. అన్ని కులాలలో ఐక్యత ఉన్నట్లు అందరూ తమ హక్కులను ప్రభుత్వానికి విన్నవించుకున్నట్లు ముస్లీం జేఏసీ కూడా తమ హక్కుల సాధనకై మాట్లాడడం జరుగుతుందన్నారు. సమ్మెళనానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ మహ్మద్ అన్సా రీ, ప్రధాన వక్తలుగా సలీం పాషా, కవిరచయిత స్కై బాబా, యూనస్ పర్వేజ్, సయ్యద్ రసూల్లతో పాటు తదితరులు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ముస్లీం యువకులు ఎండి రహిముద్దిన్, అమేర్, సోహేల్, హమీద్, అన్వర్, నయీమ్, అమీర్, జావిద్, సుమేర్, గౌస్, అప్సర్, అర్బాత్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా యాజమాన్యాన్ని కలిసి రాజీవ్ రహదారి వ్యాపారస్తులు

పాలకుర్తి, ప్రభాతవార్త.



బసంతనగర్ టోల్ ప్లాజా యాజమాన్యాన్ని రాజీవ్ రహదారిపైన వ్యాపారాలు నిర్వహిస్తున్న పలు దుకాణాలకు చెందిన యాజమానులు హెచ్ కెఆర్ యాజమాన్యాన్ని కలిశారు. టోల్ ప్లాజా నుంచి బసంతనగర్ బస్టాండ్ వరకు ప్రధాన కూడలి అయినటువంటి బస్టాండ్ వరకు వీధి దీపాలను చూసుకోవాల్సి న బాధ్యత హెచ్కెఆర్ యాజమాన్యందని, గత కొన్ని నెలల నుంచి టోల్ ప్లాజా యాజమాన్యం లైట్ల విషయంలో పట్టించుకోవడం లేదని, దీని వల్ల టోల్ ప్లాజా నుంచి బసంతనగర్ బస్టాండ్ వరకు చీకటి ఉంటుందని వారు పేర్కొన్నారు. కొన్ని సార్లు లైట్లు వస్తూ, పోతున్నాయని, దీంతో తరుచూ రాజీవ్ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే వ్యాపారాలకు కూడా ఇబ్బందికరంగా మారిందని వారు హెచ్కెఆర్ యాజమాన్యం దృష్టికి తీసుకుపోయారు. టోల్ ప్లాజా యాజమాన్యంను కలిసిన వారిలో మేకల గంగమ్మ, ఎండి.గౌస్, బదావత్ జగన్, ఎండి.యూసుఫ్ బేగ్, షబ్బీర్ పాషా, తాటిపాముల తిరుపతి, సత్యనారాయణ, ఎండి.ఆసిఫ్ తదితరులున్నారు. కాగా కన్నాల సర్పంచ్ మల్క చంద్రకళ రామస్వామి కూడా టోల్ ప్లాజా మెనేజర్తో వ్యాపారస్తుల ఇబ్బందులపైన చర్చించారు. నిత్యం లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని వారు టోల్ ప్లాజా యాజమాన్యానికి సూచించారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## కృష్ణవేణి లో మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం లోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో భారత రత్న, నోబెల్ బహుమతి గ్రహిత మదర్ థెరిస్సా 113వ జన్మదినోత్స వ వేడు కలను పాఠశాల సిబ్బంది ఆద్వ ర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలలో బాగంగా కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మదర్ థెరిస్సా చేసిన కృషి, సేవలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించి, ప్రతి విద్యార్థి కూడా మదర్ థెరిస్సా వలె సేవ గుణం ను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీదర్ బాబు, రంజిత్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, ఉపాద్యా యుని, ఉపాద్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## కోటి వృక్షార్చన లో భాగంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం స్వతంత్ర భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చన లో బాగంగా రామగిరి మండలంలో శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధుల ఆద్వర్యంలో చెట్ల మొక్కలు నాటడం జరిగింది. 17 గ్రామ పంచాయతీలో 12,750 చెట్లను ఆయా గ్రామ సర్పంచులు, సెక్రెటరీలు ఫీల్డ్ అసిస్టెంట్లు చెట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ జరగాలంటే మొక్కల పెంపకం తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవక్క కొమురయ్య. జడ్పీటీసి శారద, వైస్ ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి, ఎంపీడీఓ ఇనుముల రమేష్, సూపరింటెండ్ సురేష్, ఏపీఓ రవిందర్, సెక్రెటరీ ఆకాష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాధురి, అశ్విని, నూతన, సంధ్య, సుప్రియ, వెంకటేష్ పాల్గొన్నారు.

## కృష్ణవేణి లో గ్రీన్ డే వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త




రామగిరి మండలంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ప్రతి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా గ్రీన్ కలర్ డే వేడుకలు పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పిల్లలందరూ ఆకుపచ్చ రంగు దుస్తూలతో అలరించారు. మరి కొంత మంది పిల్లలు కొన్ని రకాల పండ్లు, కూరగాయల వేషధారణలో ఆకట్టుకున్నారు. చెట్లని నరికితే వచ్చే నష్టం గురించి పిల్లలు చేసిన నాటిక అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి, పాఠశాల ప్రిన్సి పల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీదర్ బాబు, రంజిత్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

# తెలంగాణలో బిజెపి గెలుపుకై కృషి చేయండి

- కర్ణాటక ఎమ్మెల్యే బస్వరాజ్ ముతిముద్

**కొడిమ్యాల, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో బిజెపి పార్టీ విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షులు రవీంధర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే బసవరాజ్ ముతిముద్ హాజరై పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో బూత్‌స్థాయిలో పార్టీని పటిష్టం చేసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.బసవరాజ్ ముతిముద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరినారు.ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ కుటుంబ బిఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలు తప్పా ,రాష్ట్రంలో ఏమి అభివృద్ధి కాలేదన్నారు.అందుకే వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వం మరోసారి కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వం మరోసారి అధికారం రావడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారం లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీంధర్‌రెడ్డి,మాజీ మంత్రి సుద్దాల దేవయ్య,మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్‌యాదవ్,అసెంబ్లీ



కన్వీనర్ పెరక శ్రావణ్‌కుమార్,జాడి బాల్ రెడ్డి,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వడ్లకొండ బుచ్చి రాములు,బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు గోల్కొండ రాజు,మండల ఉపాధ్యాక్షులు శ్రీనివాస్‌రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకం పద్మ,బిజెవైఎం మండల అధ్యక్షులు నాగరాజు,బిజెపి మండల నాయకులు గౌతమ్‌రెడ్డి,సురుగు శ్రీనివాస్,శ్రీనివాస్ చారి,రఘుపతిరెడ్డి,శేఖర్,రామచంద్రరావు,శోభన్,అరుణ్,నరేష్,ప్రేమ్,రాకేష్,రాజు,సాయిబాబా,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనియన్‌కు రాజకీయ లక్ష్యం ఉండాలి



- చట్ట సభలకు తమ ప్రతినిధులను గెలిపించుకోవాలి - కూనంనేని సాంబ శివ రావు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** యూనియన్‌కు ఒక రాజకీయ లక్ష్యం ఉండాలని, తమ ప్రతినిధులను చట్ట సభలకు గెలిపించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. శనివారం గోదావరిఖనిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ మహాసభలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో అనేక పోరాటాలు, త్యాగాలు చేసిన మన నాయకులు అనేక హక్కుల సాధించి పెట్టారని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్మిక వర్గం కోసం పని చేసే ప్రజాప్రతినిధులు లేకుంటే బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు తమ ఇష్టారీతిలో కార్మిక హక్కులను కాలరాస్తాయని, సింగరేణి ప్రైవేటీకరణ మరింత వేగవంతమవుతుందని అన్నారు. సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో ఎలాంటి పొత్తులుండవని, ఎఐటియుసి ఒంటరిగానే పోటీ చేస్తుందని అన్నారు. సమావేశంలో ఇండియన్ మైన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జోసెఫ్, ఎఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసఫ్, బాలరాజు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.గట్టయ్య, వి.సీతారామయ్యలు, నాయకులు మిర్యాల రంగయ్య, కె.రాజ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కలవేన శంకర్, సాబీర్ పాషా, తాండ్ర సదానందం, యూనియన్ నాయకులు ఎల్.ప్రకాష్, బి.వెంకట్యామి, కె.సారయ్య, కె.రాజకుమార్, వీరభద్రయ్య, బాజీ సైదా, వైవి.రావు, రంగు శ్రీనివాస్, ఎం.రమేష్, రాము తదితరులున్నారు.

# మీ బిడ్డలం ఆదుకోండి

- రెగ్యులర్ చేయాలని సిఎం కెసిఆర్‌కు ఎఎన్ఎంల వినతి
- జగిత్యాలలో భిక్షాటన చేసి ఎఎన్ఎంల నిరసన
- ప్రభుత్వం దిగి రాకుంటే వచ్చే నెల 16 వరకు సమ్మె కొనసాగిస్తాం
- తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ వెల్లడి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** మేము గత 16 ఏళ్లుగా వైద్య,ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్‌లో ఎఎన్ఎంలుగా ప్రజలకు వైద్య సేవలు చేస్తున్న మీ బిడ్డలం,పెరిగిన నిత్యావసర ధరలతో పోటీపడలేక,చాలీ చాలని జీతాలతో గోస పడుతున్నాం,మా ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఎఎన్ఎంలు కోరారు.జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట జిల్లాలోని 200 మంది సెకండ్ ఎఎన్ఎంలు రెగ్యులరైజ్ చేయాలని ఎఐటియుసి అనుబంధ తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నాయకత్వంలో సమ్మె చేస్తున్నారు.శనివారం సమ్మె 11వ రోజుకు చేరుకోగా ఎఎన్ఎంలు అంబేద్కర్ చౌరస్తాలో బాటసారులు దుకాణాల్లో బస్సుల్లో భిక్షాటన చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు.మా పరిస్థితికి ముఖ్యమంత్రి కెసిఆర్ కారణమంటూ అసహనం వ్యక్తం చేస్తూ కొందరు ఎఎన్ఎంలు పిల్లలను ఎత్తుకొని భిక్షాటన చేశారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు యూనియన్ నాయకులతో రెండు సార్లు చర్చలు జరిపిందని రెగ్యులరైజ్ మినహా వేరే ఆప్షన్ చెప్పాలని మాతో ప్రభుత్వ పక్షాన హాజరైన పెద్దలు



చెప్పగా మాకు వేరే ఆప్షన్ లేదని,కేవలం రెగ్యులరైజ్ మాత్రమేనని ఖరాఖండిగా చెప్పామన్నారు.రెండు సార్లు జరిపిన చర్చల్లో తాను పాల్గొన్నానని చెప్పారు.రాష్ట్రంలో సుమారు 6 వేల మందికి న్యాయం చేయాలని ఎఎన్ఎంల పక్షాన మధురిమ సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం దిగిరాకుంటే ఈ సమ్మె వచ్చే నెల 16 వరకు కొనసాగించాలని రాష్ట్ర యూనియన్లు నిర్ణయం తీసుకున్నాయని,సమ్మెను రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతంగా చేస్తామని మధురిమ హెచ్చరించారు. కార్యక్రమంలో నీరజ, పద్మ, ఎలిజబేత్, ఊర్మిల, ఎం.శిరీష, మేరి, శారద, పి.శిరీష, సుప్రియ, జయప్రద, ప్రశాంతి, రాజమణి, జమున, స్వరూప, చిలుకమ్మ, సుజాత, సరోజ, పుష్ప, సౌజన్య, రమాదేవి, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, రాధ, శైలజ, సునీత, అహల్య, లక్ష్మికాంత, సుగుణ, మహేశ్వరి, షాలీ మున్నిసా, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పశువైద్య పశు సంవర్ధక శాఖ అధికారిగా వేణుగోపాల్‌రావు

**జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారిగా డాక్టర్ వేణుగోపాలరావు డ్యూటీ బాధ్యతలు చేపట్టారు.పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్నటువంటి వేణుగోపాల రావును జగిత్యాల జిల్లాకు ఫుల్ అడిషనల్ చార్జీగా నియమిస్తూ రాష్ట్ర డైరెక్టర్ రామ్‌చందర్ ఉత్తర్వులు జారీ చేశారు.టిఎన్జీవిఏ జగిత్యాల జిల్లా అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు.ఈ మేరకు గతంలో ఫుల్ అడిషనల్ చార్జీగా కొనసాగినటువంటి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాలకృష్ణమూర్తి యధా స్థానానికి వరంగల్ జిల్లాకు పంపించారు.ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్,అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్,కార్యదర్శి నాగేందర్‌రెడ్డి,అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాష్ట్ర అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క రోజు - కోటి మొక్కలు



**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో ఒకే రోజు - కోటి మొక్కలు నాటే కార్యక్రమం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ, జిల్లా కలెక్టర్‌ల ఆదేశాల మేరకు శనివారం నిర్వహించారు. పట్టణంలోని సాయిబాబా ఆలయ వెనుక గల నాగులమ్మ ఆలయం వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషాలు వెయ్యి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా కోరుట్లలో మొక్కలు నాటామన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర హరిత తెలంగాణ మారబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో :** తెలంగాణ హరితహారం కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్ ఆధ్వర్యంలో మండలంలోని గంబీర్‌పూర్, పోతారం గ్రామాల్లో మొక్కలు నాటారు. అలాగే స్థానిక పోలీసు స్టేషన్ ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై, పోలీసు సిబ్బంది పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పోతు సింధూజరాజశేఖర్, ధర్మపురి జలేందర్, ఎంపీడీఓ జనార్ధన్, మండల అధికారులు, గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం

- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సరైన పత్రాలు లేని 123 వాహనాలు స్వాధీనం,20 లీటర్ల గుడుంబా సీజ్
- మాదక ద్రవ్యాలను,పేలుడు పదార్థాలను కనిపెట్టే డాగ్స్ స్క్వాడ్‌చే తనిఖీలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు డిఎస్పీలు వెంకటస్వామి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలుకవాడలో శనివారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి,ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ, గ్రామంలో,కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని,నేర రహిత గ్రామాలుగా చేయాలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా మాదక ద్రవ్యాలను,గంజాయి వంటి మత్తు పదార్థాలను ,పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలాలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని,సరైన నంబర్ ప్లేట్స్ లేని 40 వాహనాలు సీజ్ చేయడం జరిగింది.అదే విధంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్సి,ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు.ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు.ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కు కాల్ చేయాలని వెంటనే చర్యలు చేపడుతామని అన్నారు.తనిఖీలు నిర్వహించడం ద్వారా నేరాల రేటు తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం తరుచూ నిర్వహిస్తామని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజా,గుడుంబా రవాణా,విక్రయాలు చేసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాంకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్,ఎస్సైలు ఖాన్,ఎస్సైలు ఎస్సైలు,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్,డిస్ట్రిక్ట్ గార్డు సిబ్బంది హోమ్ గార్డులు పాల్గొన్నారు.



# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** మన భవిష్యత్ తరాలు ఆహ్లాదకర జీవనం కొనసాగించేందుకు అభివృద్ధి, సంపదతో పాటు మంచి వాతావరణం, కాలుష్య రహిత పర్యావరణం అందించడం కోసం విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బ్లాక్ -6, ఫార్మసి కాలేజ్ ఎదురుగా ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని జిల్లా కల్టెర్, మేయర్, ఇతర ప్రజాప్రతినిధుల, అధికారులతో కలిసి మొక్కలను నాటారు. కరీంనగర్ పట్టణంలో 40 వేల మొక్కలను నాటే లక్ష్యాన్ని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా బ్లాక్-6లో 4వేల మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ,



జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమాన్ని ఒక పండుగగా నిర్వహించడం హర్షదాయం

**- అల్ఫోర్స్ విద్యాసంస్థను అభినందించిన మంత్రి గంగుల**



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** హరితహారం చాలా అద్భుతమైన కార్యక్రమమని, అనేక లాభాలు సమాజానికి చేకూరుతున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, పాఠశాల విద్యార్థులు మంత్రి గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునిల్‌రావు వారి సారధ్యంలో కరీంనగర్ శివారులో నిర్వహించిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో పాల్గొనడానికి బయల్దేరేముందు వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం చాలా మంచి ఫలితాలనిస్తుందని, సమాంజలో గ్రీన్ కవర్ శాతం పెరుగుతుందని తెలుపుతూ వారు చేసే కృషి మనందరికి మార్గదర్శకమని కొనియాడారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణకు హరితహారం ప్రారంభించిన నాటి నుండి వారిని స్ఫూర్తిగా తీసుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో పాటు సమాజంలో హరితహారం కార్యక్రమాన్ని ఒక పండుగగా నిర్వహించడం చాలా హర్షదాయకమని చెప్పారు. ప్రతి ఒక్కరు వారి యొక్క ఆశయాన్ని నెరవేర్చడానికై హరిత సైనికులులగా విధులు నిర్వర్తించి చెట్ల పెంపకానికై తెలుపబడిన మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. స్థానిక మంత్రి గంగుల కమలాకర్, జిల్లా యంత్రాంగంతో కలిసి జిల్లాలో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయానికి అన్ని రకాలుగా చేయూతనందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు చెట్ల పెంపకాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని, వాటి సంరక్షణకై కృషి చేసి హరిత తెలంగాణ కలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంటనే నట్టల నివారణ మందులు ఇప్పించాలి

**- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్**

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** సీజన్ మొదలై మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వలేదని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం కరీంగనర్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సరానికి మూడు సార్లు ఇవ్వవలసిన నట్టల నివారణముందుల వర్షాకాలం మొదట్లో ఇవ్వవలసి ఉండగా ఆగస్టు నెల పూర్తి అవుతున్న నేటికి ఇంకా నట్టల మందు జీవాలకు తాగించలేదని, వెంటనే నట్టల నివారణ మందులు ఇప్పించాలని జిలాన పశు వైద్యాధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, అవసరమున్న చోటా ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సొసైటీల ఎన్నికలపై గ్రామాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి బి.నరేందర్



సానుకూలంగా స్పందించి త్వరగా మందులు ఇప్పంచే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్కురి సతీష్ కురుమ, చిట్కురి రాజమల్లు, ఇరు కొమురయ్య, ఇరుమళ్ల రాము, కడారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి... పర్యావరణాన్ని కాపాడండి

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్**

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 26 :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ హరితహారం కార్యక్రమం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి...పర్యావరణాన్ని కాపాడండి అని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. శనివారం హరితహారంలో ఒక్కరోజు ఒక్కకోటి మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఈదులగట్టపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానకొండూర్ మండలంలో ఒకేరోజు 22,500మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఆకుపచ్చ తెలంగాణ మార్చడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములై విజవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కొండపల్కల యువకుడు సెంట్రల్ కానిస్టేబుల్‌కు ఎంపిక

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 26 :** మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన దూలం శివగౌడ్ యువకుడు సహస్ర సీమాబల్ సెంటర్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. కొండపల్కల గ్రామానికి చెందిన దూలం సంధ్యవీరస్వామిగౌడ్‌కు ముగ్గురు కుమారులు, పెద్దకుమారుడు శివ పదవ తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ హుస్నాబాద్ గురుకుల కళాశాలలో చదువుకున్నాడు. ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. పెద్దకుమారుడు గణేష్‌గౌడ్ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇద్దరు అన్నదమ్ములు కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన శివను గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్యాల రాములుగౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ తిరుపతిగౌడ్, వార్డు సభ్యులు తిరుపతిగౌడ్, నలగొండ రాజు, దూలం వీరస్వామి ఘనంగా సన్మానం చేపట్టి అభినందించారు.



# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ప్రొఫెషనల్ +



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో చాలా గొప్పగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ప్రొఫెషనల్+ కార్యక్రమానికి ముఖ్యఅథిగా హాజరై, మాట్లాడుతూ.. వృత్తి వ్యక్తికి ఒక గొప్ప అవకాశం, మార్యాదను తేచ్చి పేట్టెదని, తద్వారా సంతృప్తి కలుగుతుందని అన్నారు. సమాజంలో వివిధ వృత్తులు ఉన్నాయని, ప్రతి ఒక్క వృత్తికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని తెలుపుతూ వివిధ వృత్తుల ద్వారా సమాజం అభివృద్ధి చేందుతుందని చెప్పారు. ప్రత్యేకంగా గుర్తింపు పొందాలనుకుంటే వృత్తిని యేంచుకోవాలని, క్రమశిక్షణతో వ్యవహరించి ఉత్తమంగా బాధ్యతలను నిర్వర్తించాలని చెప్పారు. ప్రతి ఒక్కరు వృత్తిని ఎంపిక చేసుకోవడంలో చాలా బాధ్యతయుతంగా ఉండాలని చెప్పారు. సమాజంలో వివిధ రకాల వృత్తులైన టీచర్, కార్పనెటర్, డ్రైవర్, డాక్టర్, ఇంజర్, ప్లంబర్, మేస్త్రీ, తోటమాలి తదితర వృత్తులు, పనులు ఉన్నాయని చెప్పారు. వారి చేసే కేంద్రాల నమునాలను పాఠశాలలో ప్రత్యేక్షంగా చూపెట్టడం జరిగింది. వాటన్నిటిని పూర్తి చేయాలనుకునే వారు తప్పనిసరిగా ముందుకు కొనసాగాలని చెప్పారు. వేడుకలలో భాగంగా పలువురు విద్యార్థులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. దీనిని రెట్టింపు చేయడం వలన గుర్తింపు వస్తుందని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు తెలిపిన సమాచారం చాలా గొప్పగా ఉందని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చాలా అలరించాయి. ఈ కార్యక్రమంలో పాలొన్న తల్లిదండ్రులు కార్యక్రమ విదివిధానాలు ప్రశంసించారు. విద్యార్థులు మాట్లాడే విధానాలు, సమాచారం చాలా ఉత్తేజరపిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భగవతిలో మై ఫేవరెట్ ఫ్రూట్ సంబరాలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** భగవతి చిన్నారులకు పండ్ల యొక్క ప్రాధాన్యతను తెలియజేయడానికి గాను మొదటి, రెండవ తరగతులలో పండ్ల యొక్క వేషదారణతో వేదికపై చిన్నారులు అలరింపచేశారు. జంక్ ఫుడ్ విస్తరిస్తూ, చిన్నారుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న నేపథ్యంలో పిల్లలకు పండ్ల యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ చిన్నారులు పలు రకాల పండ్ల వేషధారణతో విచ్చేసి, వేదికపై వాటిని ప్రదర్శిస్తూ వాటి ఉపయోగాలను, వాటిని తినడం వల్ల లభించే విటమిన్లను, పోషకాలను చాలా చక్కగా వివరించారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. పండ్ల వేషధారణతో అలరింపజేసిన చిన్నారును, వారికి సహకరించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా చిన్నారులకు పలు రకాల పండ్ల రకాల గురించి తెలియడమే కాకుండా వాటిని తినడం వల్ల కలిగే లాభాలు కూడా తెలుస్తాయని వివరించారు. జంక్ ఫుడ్‌ను నిషేధిస్తూ పండ్లను తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మూడవ, నాలుగవ, ఐదవ తరగతుల విద్యార్థులకు కాగితంలో కళాకృతులను తయారు చేసే కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు పేపర్ క్రాఫ్టలో తమ ప్రతిభను చాటుతూ విభిన్న కళాకృతులను తయారు చేసి ప్రదర్శించారు. వారి వారి కళాకృతులతో వేదికను ఆకట్టుకునేలా చేశారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసే సృజనాత్మక కార్యక్రమాలకు పాఠశాల స్థాయి వేదిక ఆధారం కావాలని తెలియజేశారు. విద్యార్థులకు తమ అభినందనలు తెలిపారు.



# బిఆర్ఎస్ పార్టీ నుండి గడప దాటనున్న దళిత బలమైన నేత.. ?

## - కాంగ్రెస్ పిలుస్తుంది.. మంతనాలు జరగుతున్నాయి..?

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



రేపు జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో పాత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 అసెంబ్లీ స్ధానాలలో హుజురాబాద్ అసెంబ్లీ స్ధానానికి బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యూహాలు, ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఈ తరుణంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డిని అధిష్టానం ప్రకటించడం, బిజెపి ఎమ్మెల్యేగా ఈటల రాజేందర్ కొనసాగుతుండడం, కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం జర ఎక్కువగా ఉండడంతో అశావాహులు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా, హుజురాబాద్ పట్టణానికి చెందిన యువ, బలమైన దళిత నేత, బిఆర్ఎస్ పార్టీలో క్రీయశీలకంగా 5సంవత్సరాల పాటు తన వంతు రాజకీయ ప్రాభల్యాన్ని కింది స్థాయి నుండి ప్రగతి భవన్ వరకు బలమైన, సుపరి చితమైన నేతగా రాణించిన బిఆర్ఎస్ యువ దళితనేత దొంత రమేష్ తీవ్ర అసంతృప్తితో రగిలి పోతున్నారు. ఈ దశలో బిఆర్ఎస్ పార్టీ గడప దాటడానికి నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల ్లందకుంట పరిధిలోని తన బలగాన్ని, ముఖ్య అనుచరులను పార్టీని వీడడానికి మంతనాలు జరిపినట్లు తెలిసింది. ఈ సంఘటనపై శనివారం ప్రభాతవార్త దళిత నేత దొంత రమేష్‌ను ప్రశ్నించగా, ఆయన ఆసక్తి కరమైన విషయాలను వెల్లడించారు. తాను చిన్ననాటి నుండి నాటి ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విధ్యార్థి విభాగం నుండి కళాశాల అధ్యక్షుడిగా, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరిగా, రాష్ట్ర ఎస్సి సెల్ కో- కన్వీనర్‌గా, పదవులను నిర్వహించినప్పటికి తెలం గాణ రాష్ట్రం ఆవిర్బా వించిన తర్వాత అప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఆ ప్రాంత బలమైన సీనియర్ కాంగ్రెస్ నేతలతో సత్సంబదాలు ఉండడంతో, తెలంగాణ ప్రాంతం నుండి అతిరథ మహారథులైన పలు రాజకీయ పార్టీల లీడర్లతో పాటు సాధారణ భక్తుల వరకు తిరుమల తిరుపతి దేవాస్థానానికి దర్శనానికి, వసతి కోసం రమేష్ సిఫారసులు చేసి, ఈ ప్రాంత ప్రజల మన్నలను పొందారు. రమేష్‌కు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్న పరపతిని గ్రహించిన తెలంగాణ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం అనుసంధాన అధికారిగా నియమించగా మూడు సంవత్సరాల పాటు ఆయన విసృతంగా సేవలందించారు. హుజురాబాద్ నియోజక వర్గంతో పాటు పలు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తన వంతుగా, తన యువ బలగంతో పార్టీకి సేవలందించారు. ఆ తరుణంలోనే 2018లో కరీంనగర్ జిల్లా పరిషత్ పదవులలో రమేష్ కుటుంబం నుండి ఒకరకి రాజకీయంగా అవకాశం ఇస్తామని, లేదా ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ పదవి కట్టబెడతామని తెలంగాణ రాష్ట్రం నుండి తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రత్యేక అధికారిగా నియమిస్తామని బిఆర్ఎస్ ప్రగతి భవన్ నేతలు ఎన్నో హామీలు ఇచ్చి, ఏ ఒక్కటి నేరవేర్చకపోవడంతో, రమేష్ తీవ్ర నిరుత్సాహానికి గురై బిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వెళ్లడానికి తన అనుచర వర్గంతో సమలోచనలు జరుపుతున్నారు. విధ్యార్థి దశ నుండి మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌రావు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌లకు ప్రియ శిష్యుడిగా ఉండి రాజకీయంగా అంచలంచలుగా రాణించాడు. రమేష్‌ను హుజురాబాద్ నుండి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ అధినేతల నుండి ఆహ్వానం బలంగా అందినట్లు సమాచారం. సొంత గూటికి వచ్చి కాంగ్రెస్ పార్టీలో క్రీయశీలక నాయకునిగా తన వంతు కర్తవ్యాలను నెరవేర్చాలని కాంగ్రెస్ అధిష్టానం రమేష్‌పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. రమేష్ బిఆర్ఎస్ పార్టీ గడప దాటితే నియోజకవర్గంలో దళిత వర్గాలతో అనేక సత్సంబంధాలు కలిగిన బలమైన బలగం, సంపద ఉన్న రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోతే..? బిఆర్ఎస్ పార్టీ ఓట్లు చీలిపోతాయని, దళిత సంఘాల నేతలు వాపోతున్నారు. దళితులతో పాటు అనేక సామాజిక వర్గాలతో ప్రత్యేక సంబంధాలు కలిగిన ఉన్న వ్యక్తి కావడంతో రమేష్ గడప దాటితే..? బిఆర్ఎస్ పార్టీకి నష్టం జరగక తప్పదని, ఈ ప్రాంత రాజీకయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి రమేష్ గడప దాటితే నియోజకవర్గంలో ఇప్పటికి అసంతృప్తిగా ఉండి మాకు ఎమ్మెల్యే భీఫాం కావాలంటూ సంవత్సరం కాలంగా బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ నేతకు దూరంగా ఉండి, తమ నిరసన గళం వినిపిస్తున్న మరో ఆరుగురు నేతలు పక్క చూపులు చేసే అవకాశం మెండుగా ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం బిఆర్ఎస్ పార్టీ నేతలను కాపాడుకోకపోతే, చెరువుకట్టకు చిన్న రంధ్రం పడి, బొంగగా మారి, చెరువు కట్ట తెగిపోయి, చెర్ల నీళ్లు చెరువెనుక పడ్డాక ఎన్ని రాజకీయ పావులు కదిపిన నష్టాన్ని పూడ్చుకోలేని పరిస్థితులే దాపరిస్తాయి తప్ప ఒరిగేది ఏమి ఉండదని విశ్లేషకులు వాపోతున్నారు.

# హుజూరాబాద్ వార్త



## క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 26 :**



మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15వ ఈశా గ్రామోత్సవం జిల్లాస్థాయి ఆటలపోటీలను రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈశాగ్రామోత్సవం క్రీడా పోటీలను నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల ఆణిముత్యాలను వెలికి తీసేందుకే పోటీలు నిర్వహించిన తెలిపారు. ఈ పోటీలు రెండు రోజలపాటు కొనసాగుతాయని తెలిపారు. ముందుగా ముఖ్య అతిథులకు ఈశా వాలంటరీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఈశా వాలంటరీ జివి.మమత, జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మాడ్గుల రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, మ్రరికొండయ్య, ఎంపీటీసీ పిట్టల కవిత, ఉపసర్పంచ్ నెల్లి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నాడు వీడేరా పోలీస్.. నేడు ఈయనే మన నాయకుడు

## -సిఐ భూమయ్య అంటేే.. వైట్ కాలర్ నేరగాళ్లకు గజగజ... ఆప్తులకు అపన్న హస్తం..



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉద్యోగాలలో సూపర్ పవర్ ఉద్యోగం అంటే మన రాష్ట్రంలో పోలీస్ శాఖలోని సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం. అలాంటిది హుజురాబాద్ ప్రాంతంలోని ఒక మారుమూల గ్రామం నుండి రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికై, అనతికాలంలోనే సివిల్ ఎస్సైగా ప్రమోట్ అయి, పాత ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో పోలీస్ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, అటు నేరాలు చేసే వారికి ముఖ్యంగా వైట్ కాలర్ నేరగాళ్లను, పసిగట్టి చట్టపరంగా కట్టడి చేయడంలో జనం గొంతుల్లో నాడు వీడేరా పోలీస్... అని అనిపించుకుని, తల్లిదండ్రులకు అన్నం పెట్టని కొడుకులను, కోడళ్లను పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కించి వారిని భయంతో భోదనలు చేసి, ఆప్తులకు అపన్న హస్తంగా ఉంటూ శభాష్ పోలీస్ అనిపించుకున్న నాటి దాసరి భూమయ్య. నేడు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకోవడం హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు కరీంనగర్ జిల్లాలో టాక్ ఆఫ్ ది పొలిటిషన్ లీడర్‌గా నియోజకవర్గంతో పాటు జిల్లాలో మారిమ్రోగింది. దరఖాస్తు చేసుకున్న సంఘటనపై ప్రభాతవార్త శనివారం భూమయ్యను ప్రశ్నించగా, ఆయన స్పందిస్తూ నేను హుజురాబాద్ ప్రాంత పౌరున్ని, నా ప్రాంత అభివృద్ధి కోసం ఒక పౌరునిగా, రాజకీయంగా శాసనసభ్యునిగా గెలుపొంది పుట్టి పెరిగిన ప్రాంతానికి సేవ చేయలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చానని అన్నారు. పోలీస్ ఉద్యోగంలో ఉన్ననాడు దాసరి భూమయ్య అంటే ఆయన పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో పాటు ప్రజల్లో ఒక బ్రాండ్ వీడేరా పోలీస్.. తప్పు చేసిన ఏ స్థాయి వ్యక్తినైన అరేయ్ అనే పదంతో గజగజ వణికించిన సత్తా ఉన్న పోలీస్ అనిపించుకన్న అనాటి ఉద్యోగి భూమయ్య, ఈరోజు ప్రజల్లోకి ఓట్లు అడగడానికి రాబోతున్నాడు. జమ్మికుంట డిగ్రీ కళాశాలలో పట్టా పుచ్చుకున్న తాను, పిల్లలకు కరాటే నేర్పిస్తూ ఆనాడు పోలీస్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోగా, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) ఉద్యోగం సంపాదించి, పోలీస్ శాఖలో కరీంనగర్, గోదావరిఖనిలో ఉద్యోగం చేసి, తన విధులను సక్రమంగా నిర్వర్తిం చానని, తన పని తనానికి పోలీస్ శాఖ పై అధికారులు సివిల్ ఎస్సైగా ప్రమోట్ చేసిన తర్వాత ఎస్సైగా ఎల్కతుర్తి, బసంత్‌నగర్, హుస్నాబాద్, మల్లా పూర్, సైదాపూర్, హుజురాబాద్, మానకొండూర్, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో భూమయ్య.. అనే ఒక బ్రాండ్‌తో ఈ వ్యక్తి పనిచేసి పోలీస్ శాఖలోని అధికారులకు కొరకరాని కొయ్యగా మారాడు. ఈయనను నక్సల్స్ ఇన్వేస్టిగేషన్ భ్యూరోకు రెండు సంవత్సరాలు బదిలీ చేసారు. ఆ తదుపరి వెల్గటూర్, కమాన్‌పూర్ ఎస్సైగా విధులు నిర్వర్తించి చట్టపరంగా పోలీస్ శాఖపై పోరాడి, ఎట్టకేలకు సిఐగా ప్రమోషన్ దక్కించుకున్నాడు. సిఐగా మంథని, జమ్మికుంట, హుస్నాబాద్‌లో పనిచేసిన అనంతరం ఆదిలాబాద్ ట్రాఫిక్ సిఐగా పనిచేసారు. తిరిగి ఉట్నూర్ ప్రాంతంలో సిఐగా పనిచేస్తున్న తరుణంలో పోలీస్ అధికారుల రాజకీయ నేతల కుట్రలలో చిక్కి ఎసిబి వలలో చిక్కుకుపోయి అ సస్పెన్షన్‌లోనే డిఎస్పి ప్రమోషన్ దక్కకుండా రిటైర్ అయిపోయారు. ఆ రోజుల్లో సిఐ భూమయ్య అంటేనే అదో ప్రత్యేకమైన బ్రాండ్‌గా పోలీస్ శాఖలో, ఇటు ప్రజల్లో రాజకీయ నాయకుల్లో ప్రకంపనలు లేపేది. ఆయన పనిచేసిన స్టేషన్‌ల పరిధిలో తల్లిదండ్రులకు భోజనం పెట్టని కేసులు, అన్నదమ్ముల భూమి గెట్టు పంచాయితీలు, అప్పుతీసుకుని ఎగవేసిన కేసులు, ఆడపిల్లలను ఆటపట్టించే కేసులలో భూమయ్య పేరు చెబితేనే ఆ



గ్రామాలలో గ్రామ పొలిమేర దాటకుండా పంచాయితీలు అక్కడే పరిష్కారం అయ్యేవి. భూమయ్య చేతికి పోయిన నేరస్తులు యమలోకానికి పోయి తిరిగి వచ్చిన కిందికే లెక్క.. భూమయ్యకు గ్రామాలలో అనేక ప్రాంతాలలో ఈనాటికి వీరభిమానులు ఉన్నారు. కొన్ని ప్రాంతాలలో భూమయ్య చేపట్టిన సామాజిక కార్యక్రమాలు పోలీస్ శాఖకు పేరుతీసుకువచ్చాయి. మరికొన్ని ప్రాంతాలలో గూడుంబ, నాటుసారాయిపై ఉక్కుపాదం మోపి, వారు ఉపాధి కొల్పోకుండా వారికి స్వయం ఉపాధి చూపించారు. నివాసాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమిని అధికారులతో మాట్లాడి ఇప్పించి గుడిసెలు వేయించడంతో మంథని ప్రాంతంలో అతని పేరమీదుగా భూమయ్య కాలనీ పేరుపెట్టుకున్నారు. తన సొంత గ్రామం కాచాపూరంలో ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మించారు. తన తండ్రి పేరున గ్రామంలో స్మాశాన వాటికను సొంత ఖర్చు నిర్మాణం చేసారు. అన్ని సామాజిక సేవలు అందించిన భూమయ్య ఎంతటి వారినైనా ఎదుర్కోవడానికి ఎక్కడ ఒక అడుగు వెనుకడుగు వేయకపోయేది. దీనితో అందరికి శత్రువుగా మారిపోయిన భూమయ్య తన సమస్య నుండి బయట పడడం కోసం ఆనాడు కాంగ్రెస్ పార్టీలో చేరి కొంత కాలం తర్వాత 2021 హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో భూమయ్యపై అన్ని కేసులు ఎత్తివేస్తామన్న బిఆర్ఎస్ అధిష్టానం హామీ ఇవ్వడంతో బిఆర్ఎస్ పార్టీలో చేరి ఇంతకాలం కొనసాగారు. తిరిగి ఇటీవల టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌ల సమక్షంలో తిరిగి తన సొంతగూడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థిగా గాంధీభవన్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి భూమయ్య దరఖాస్తు చేసుకోవడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో టాక్ ఆఫ్ ది నియోజకవర్గంగా మారిపోయింది.

# ఢిల్లీ లిక్కర్ స్కాంకు 26 రేట్లు అధికారికంగా లిక్కర్ టెండర్ల ద్వారా దోపిడీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఢిల్లీ లిక్కర్ స్కాంకు 26 రేట్లు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా లిక్కర్ టెండర్ల ద్వారా దోపిడీ చేసిందని బిఎస్పి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి గోలివాడ ప్రసన్నకుమార్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో పార్టీ రామగుండం నియోజక వర్గ అధ్యక్షులు కాసిపేట స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని చెబుతున్న బారాసా ప్రభుత్వం రాష్ట్రాన్నిఅప్పుల పాలు చేసిందని అన్నారు. బిసి బంధు, గృహలక్ష్మి, దళిత బంధు పథకాలు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భూములను అమ్ముతున్నారని, నవంబర్‌లో జరగాల్సిన తెలంగాణ రాష్ట్ర మద్యం షాపుల టెండర్లను, ఆగస్టులోనే నిర్వహించారని, మద్యం షాపుల టెండర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క మద్యం సీసా అమ్మకుండా 2,639 కోట్ల రూపాయలు అధికారికంగా దోచుకోవడం జరిగిందని అన్నారు. టెండర్లు రాని వారి డబ్బులు తిరిగి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిలుక రాంమ్మూర్తి, సిరికొండ సది, గద్దల శ్రీనివాస్, జనగామ మల్లేష్, రత్నం మధు, తోకల రమేష్, పెరుక మోహన్, కాసర్ల పోశమల్లు, ఆరెపల్లి దిలీప్, జనగామ శ్రీసాయి, దేవునూరి మనోజ్ తదితరులున్నారు.

# చందుర్తిలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

విశ్వమాత, మానవతా మూర్తి, భారత రత్న మదర్ థెరిసా 113వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ప్రపంచానికి చాటిన మానవతా మూర్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. మానవత్వం మూర్తీభవించిన మహిమాన్విత, అభ్యాగులను, అన్నార్తులను, రోగార్తులను, అనాథలను తన చల్లని చేతులతో చేరదీసి సేవ చేసిన మాతృమూర్తి థెరిసా, మానవ సేవే మాధవ సేవగా భావించి ఆ సందేశానికి ప్రతీకగా నిలిచిన మానవతా మూర్తి ఆమె. శాంతి, స్నేహం, దయ, ప్రేమ, సహనుభూతులే ధ్యేయమైన అమృతమూర్తి త్యామయి, స్నేహశీలి, ప్రేమమయి థెరిసా, అనాథలు, దివ్యాంగులు, వృద్ధులు, అంటు వ్యాధుల బాధితులు మరణించే సమయానికి చేరువైన వారికి ఆపన్న హస్తం అందించిన విశ్వ మాత అన్నారు. భారత రత్న మదర్ థెరిసా అని, 1952లో కోల్‌కత్తాలోని శిథిలమైన కాళిఘాట్‌ని సంస్థ నిర్వాణ కోసం తీసుకున్నారని, దానికి నిర్మల హృదయ్ అనే పేరు పెట్టారని, తన పేరును మదర్ థెరిస్సాగా మార్చుకున్నారని, 20వ శతాబ్దిలో అత్యధిక అభిమానం పొందిన వ్యక్తిగా మదర్ థెరిస్సా ఎంపిక చేయబడ్డారని, చిరస్మరణీయమైన సేవలకు ప్రపంచం ఆమెను విశ్వమాత అని అప్యాయతగా పిలుచుకుందని, భారత ప్రభుత్వం 1962లో పద్మశ్రీ, 1980లో భారత దేశంలో అత్యున్నత పురస్కారం భారత రత్నలతో ఈ రత్నాన్ని గౌరవించుకుందని, ప్రపంచ అత్యున్నత పురస్కారం నోబెల్ శాంతి



బహుమతి పొందిన విశ్వ మాత మదర్ థెరిసా, 2018 ఆగస్టు 26న యుగోస్లోవియాలో జన్మించి, తదనంతరం భారత దేశానికి వచ్చి భారత పౌరసత్వం తీసుకొని కోల్‌కత్తా ప్రజలకు, భారతీయులకు అనేక సేవలు చేశారని, భారతీయ సంస్కృతి ఆచరిస్తూ తెలుపు రంగు చర, నీలి రంగు అంచుతో చీర ధరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, రాకం రవి, మమత, స్వప్న, రాజూరి భూ జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతలపై అవగాహన కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని వన్‌టౌన్ పోలీసు వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైం, షీటీంల వారి కలయికతో స్థానిక విద్యార్థినీ, విద్యార్థులకు షీటీం, మహిళల భద్రతలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. మహిళల భద్రతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు వివరించారు. అనంతరం రక్షాబాంధన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో రెండవ సిఐ ప్రసాద్ రావు, సైబర్ క్రైమ్ విభాగం ఇన్‌స్పెక్టర్, ఎస్ఐలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని కోకాపేటలోని 2 ఎకరాల స్థలంలో పెరుకల ఆత్మ గౌరవ భవనంకు ఆది వారం రోజున భూమి పూజ మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ఈ పోస్టర్‌ను చందుర్తి మండల కేంద్రంలో పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు మార్త సత్తయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూమి పూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పెరక సంఘం నాయకులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పెరుక సంఘం నాయకులు మర్రి లక్ష్మణ్, మార్త మల్లేశం బాబు, మహేష్, రాజు, సురేష్, మల్లేశం, వెంకటేశం, మర్రి మల్లేశం, శ్రీనివాస్, రవి తదితరులున్నారు.

# విద్యార్థులకు గోదావరిఖని టూటౌన్ పోలీసుల అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్‌పై శనివారం అవగాహన కల్పించారు. యైటింక్లయిన్‌కాలనీలోని కస్తూర్బా స్కూల్‌లో సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్, మహిళా చట్టాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, షీటీమ్స్, హాక్ ఐ యాప్, అభయ యాప్‌ల యొక్క ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు. మహిళల రక్షణ, భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది మా బాధ్యత అని భరోసా కల్పించారు. అదేవిధంగా పోలీసు అధికారులకు విద్యార్థులు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ చంద్రశేఖర్, మధుసూదన్, పోలీస్ సిబ్బంది, టీచర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడా దుస్తుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త



వాలీబాల్ క్రీడాకారులకు చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీం శనివారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీం మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దారుఢ్యానికి దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంబాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గత నాలుగు నెలల క్రితం కురిసిన భారీ వర్షానికి విద్యుత్ స్తంబాలు విరిగిపోవడంతో వాటి స్థానంలో సెస్ అధికారులు నూతన స్తంబాలను ఏర్పాటు చేసినప్పటికీ విరిగిపోయిన పాత స్తంబాలను తొలగించకపోవడంతో ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ విషయమైనా సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు మాట్లాడుతూ విరిగిపోయిన పాత స్తంబాల విషయం తమ దృష్టికి రాలేదని, వెంటనే విరిగిపోయిన విద్యుత్ స్తంబాలను తొలగిస్తామని తెలిపారు.

## ఆరుగురికి గొర్రెల యూనిట్ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం గ్రామంలో రెండవ విడత గొర్రెల పంపిణీలో భాగంగా ఆరుగురికి గొర్రెల యూనిట్లను జడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన ఎగుర్ల అశోక్, చేనవేన కుమారస్వామి, చేనవేన సంతోష్, చెల్కల ఒదెలు, ఎగుర్ల చిన్నయ్యల, నర్ర రాజేష్‌లకు గొర్రెల యూనిట్లను జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అజయ్ కుమార్, ముత్తారం పశు వైద్య శాల అధికారిని రేఖ, మైదంబండ ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, పోతారం సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, హరిపురం సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు, బిఆర్ఎస్ నాయకులు, లబ్దిదారులున్నారు.

## సింగరేణి కార్మికులే తోబుట్టువులు

### - బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



తోబుట్టువులు లేని నాకు సింగరేణి కార్మికులే తోబుట్టువులని బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిని బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గని కార్మికులను కలిసి మాట్లాడారు. ఏ పండుగైనా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులతో జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. రాఖీ పండుగ వేడుకలను ముందస్తుగా ప్రారంభించి, కార్మికులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గని కార్మికులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అన్నదమ్ముల్లు లేని నాకు సింగరేణి కార్మికులే తోబుట్టువులని అన్నారు. సింగరేణి కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందు ఉండి నిలబడ్తామని అన్నారు. భవిష్యత్‌లో మీ ఆశీర్వాదంతో ముందుకెళ్తామని, మీ ఇంటి ఆడ బిడ్డగా దీవించాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో క్రిష్ణవేణి, సంపూర్ణ, పుష్పలత, మౌనిక, రజిత, మంగ, పద్మ, గంగయ్య, తిరుపతి, క్రాంతి, రవి, అనిల్, అజయ్ తదితరులున్నారు.

# నియోజక వర్గ ప్రజలే నా బలం బలగం

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నియోజక వర్గ ప్రజలే నాకు పూర్తి బలం బలగమని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. వారికి నేను జీవితమంతా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ మేరకు ఆయనకు చొప్పదండి శాసనసభ ఎన్నికల్లో పార్టీ టికెట్టు కేటాయించగా చొప్పదండి మొదటిసారి రావడంతో స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నుండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. బారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. నియోజకవర్గ కేంద్రంలోని ముఖ్యమంత్రి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కల్వకుంట చంద్రశేఖర్‌రావు, టిఆర్ఎస్ అభ్యర్థిగా రెండవసారి ప్రకటించినందుకు కెటిఆర్‌కు, వినోద్‌కుమార్‌కు సంతోష్‌కుమార్‌కు శిరస్సు వచ్చి దన్యవాదాలు తెలిపారు. అభ్యర్థిగా నన్ను 2018లో నిలబెట్టారని అన్నారు. నియోజక వర్గప్రజలందరూ మా బిడ్డలని మా ప్రాంతం కూడా మరొకసారి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలక నాయకులకు ఇంత పెద్ద ఎత్తున తరలవచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్తను, గుండెల్లో పెట్టి చూసుకుంటా కంటి కి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కార్యకర్తలే నా బలం బలగం మీరే నా కుటుంబం మీరు ఉంటేనే నేను ఉంటా మీకోసం 24 గంటలు పనిచేస్తానని అన్నారు. మీవెన్నంటే ఉంటూ అర్ధరాత్రి కూడా మీకోసం పనిచేస్తానని ప్రతిసారి పార్టీకి నాకు అండగా ఉన్నారని అన్నారు. చొప్పదండి నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగరడానికి ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బారీ మెజార్టీతో చొప్పదండి నియోజక వర్గంలో గులాబి జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికి ఆదర్శం

**- నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయరు**

చొప్పదండి ప్రభాతవార్త:

మాతృమూర్తి మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయని జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ మంగతాయరు అన్నారు. మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మదర్ తెరిసా జన్మదిన వేడుకలలో వారు పాల్గొని మాట్లాడారు. యుగోస్లావియా దేశంలో పుట్టి భారతదేశంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను అందించారని గుర్తు చేశారు. దళితవాడలో విద్యాభివృద్ధికి శ్రీకారం చుట్టి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు చూపిన మదర్ తెరిసా సేవలు వెలకట్టలేవని అన్నారు. నిర్మల్ సదను ఏర్పాటు చేసి ఎన్నో సామాజిక సేవలను అందించాలని తెలిపారు. ఈ సందర్బంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చిన్నారి విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోనే



రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలోట్రస్మా మాజీ కోశాధికారి కుర్మచలం రత్నాకర్, పాఠశాల బోధన బోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా మద్దతివ్వండి

**- టిపిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చేందుకు మద్దుతు ఇవ్వాలని అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని మధురనగర్ పత్తికుంటపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదికారంలోకి వచ్చేలా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, 500 రూపాయలకే సిలెండర్ అందిస్తామని అన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంతోపాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, తోట సంద్య కరుణాకర్, బూర్గు గంగన్న, మహేష్, ఒడ్నాల యగ్నేష్, దూల వీరేశం, గంగాధర సుదర్శన్, రాచమల్ల భాస్కర్, సుద్దాల రాజశేఖర్‌రెడ్డి, శంకరయ్య, తాళ్ల లక్ష్మణ్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేస్తాం

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని మదురనగర్‌లో మున్నూరుకాపు సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లోని జలవిహార్‌లో జరిగే మున్నూరుకాపు ప్లీనరీ సమావేశానికి చొప్పదండి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేస్తామని అన్నారు. త్వరలోనే మున్నూరుకాపు మండల కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరాం మదుకర్‌ను, చొప్పదండి నియోజకవర్గ అద్యక్షులు మడ్లపల్లి శ్రీనివాస్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో పుల్కం గంగన్న, ఆకుల మధుసుదన్ పటేల్, వేముల అంజి పటేల్, ఆకుల శంకర్ పటేల్, రాసూరి మల్లేశం పటేల్, తోట మహిపాల్ పటేల్, తోట నాంపల్లి పటేల్, రామిడి రాజిరెడ్డి పటేల్, తూం నారాయణ పటేల్, వంగల మల్లికార్జున్ పటేల్, పానుగంటి సత్యం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యోగుస్తుల సంక్షేమ సంఘం నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎల్‌వి.సూర్యనారాయణను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం 140/2018 కమిటీ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 2 ఏరియా ఉపాధ్యక్షులు బొక్కల శ్రీనివాస్, బ్రాంచి సెక్రటరీ జూపాక శ్రీనివాస్, కోల కనకయ్య, కొప్పుల శ్రీని వాస్, కంది శ్రీనివాస్, టి.భాస్కర రావు, ఆదినారాయణ, కె.రాజేందర్, పి.సంజీవయ్య, బి.రాంబాబు తదితరులున్నారు. .



# చొప్పదండి వార్త



## హరితహరం కార్యక్రమంలో భాగంగా కోటి వృక్షర్చాన

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణకు హరితహరం కార్యక్రమంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో మండల పరిషత్ అద్యక్షులు చిలుక రవీందర్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ స్వయంయగా మొక్కలు నాటుతూ మిగితా వారితో కూడా మొక్కలు నాటించడం జరిగిందని అన్నారు. మొత్తం 750 మొక్కలు నాటమని తెలిపారు. ఇందులో పలు రకాల పండ్ల మొక్కలు, కొబ్బరి మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ఈ మొక్కలు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, అటవిశాఖ అధికారి భరన్, రుక్మాపూర్ సర్పంచ్ చిలుక లింగయ్య, పంచాయితి కార్యదర్శి మహితాబ్, ఉపసర్పంచ్ చిరంజీవి, గ్రామ పంచాయితి పాలకవర్గం ఉపాధి హామీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని 16 గ్రామాలలో కూడా ఆయా సర్పంచ్‌లు, గ్రామ పంచాయితీ పాలక వర్గం ఆద్వర్యంలో కోటి మొక్కలు నాటడం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# మొక్కలను సంరక్షించాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ**

చొప్పదండి ప్రభాతవార్త:



నాటిన మొక్కలను తప్పకుండా సంరక్షించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డిఅన్నారు. ఈ మేరకు కోటి హరితహరం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మల్లన్నగుట్ట, ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ వద్ద మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు నాటడం వల్ల వాతవరణ పరిస్థితులు మానవ జీవితానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, కొత్తూరి మహేష్, నలుమాచు జ్యోతి, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహాయకులు రవీందర్, శ్రీదర్ రెడ్డి,అంజయ్య, సుధాకర్, లలిత, ఎన్వీరాన్‌మెంటల్ ఇంజనీరు శివాణి, నాయకులు నలుమాచు రామకృష్ణ, కొత్తూరి నరేష్, దండెక్రిష్ణ, మహేశుని మల్లేశం, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరానికి దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. ఈ మేరకు కళాశాలలో సిఇసి విభాగంలో ఎస్సీ7, ఒసి ఒకటి, ఎస్టీ 1 ఖాళీలు ఉన్నాయని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు తక్షణమే కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు పనివేళలో గురుకులంలో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు.

# శరవేగంగా జరుగుతున్న 11వ ప్యాకేజ్ కాలువ పనులు

**- ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సారథ్యంలో పల్లెలు అభివృద్ధి**

**- మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజాప్రతినిధులు, నేతలు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

దాచారం గ్రామంలో జరుగుతున్న రంగనాయక సాగర్ 11వ ప్యాకేజీ కాల్వ పనులను తంగళపల్లి మండల జడ్పీటీసీ భర్త పూర్మాని రామలింగారెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పరి శీలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రామలింగారెడ్డి మాట్లా డుతూ మంత్రి కేటిఆర్ చొరవతో 11వ ప్యాకేజీ కాల్వ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రైతుల కన్నీళ్లను తుడిచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకే దక్కుతుందన్నారు. కాల్వ పనులు పూర్తయితే చిన్న లింగాపూర్, నరసింహులపల్లె, బాలమల్లుపల్లె, బస్వాపూర్, రామన్న పల్లె, లక్ష్మీపూర్, పాపయ్యపల్లె, గోపాల్‌రావుపల్లె గ్రామాలతో పాటు మిగతా



గ్రామాలకు సాగునీటి కష్టాలు తప్పుతాయన్నారు. మంత్రి కేటిఆర్ ఎమ్మెల్యేగా ఉండడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మంత్రి కేటిఆర్ ముద్ర వేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏసిరెడ్డి రామ్‌రెడ్డి, కస్తూరి తిరుపతి రెడ్డి, సత్తు రామ్‌రెడ్డి, నాంపల్లి, కర్నే బాలయ్య, ఆత్మకూరి చంటి యాదవ్, మోతె మహేష్ యాదవ్, అడగట్ల భాస్కర్, నక్క కొమురయ్య, బూరుగుపల్లి మల్లేశం, ఎల్లయ్య, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, కనకయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి వృక్షార్చన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ

**- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి...**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస పాల్గొన్నారు. ఈ మేరకు తంగళపల్లి మండలంలోని ఒబులాపూర్, అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హరిత విప్లవానికి నాంది పలికి రాష్ట్రానికి ఆకుపచ్చ తెలంగాణాగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కు తుందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ మానస రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్




పూసపల్లి సరస్వతి, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, సర్పంచ్‌లు నర్సయ్య, ఎంపిటిసిలు అంజయ్య, రాజిరెడ్డి, ఎంపిడివో లచ్చాలు, ఎంపివో విజేందర్‌రెడ్డి, ఏపివో నాగరాజు, బిఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ ముత్యంరెడ్డి, రాజు, బిఆర్ఎస్ నేతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం అందించాలి

**- తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు అందించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తంగళపల్లి మండలంలోని తంగళపల్లి, నేరెళ్ల, చీర్లవంచ పిహెచ్‌సిలలో పనిచేస్తున్న ఆశావర్కర్లు శనివారం ఎమ్మా ర్వో కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 18 వేలు అందించడంతో పాటు పనిభారం తగ్గించి జాబు చాట్ ప్రకటించాలని, సాధారణ భీమా, ప్రమాద భీమా, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించి హెల్త్ కార్డులు అందించాలని, పెండింగ్ బకా యిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, లావణ్య, హెప్సి, రుచిత, వనిత, భారతి, లక్ష్మి, భవాని, పద్మ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ సరస్వతిని సన్మానించిన మండల బిఆర్ఎస్ నేతలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియామకమైన పూసపల్లి సరస్వతిని తంగళపల్లి మండల బిఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా బిఆర్ఎస్ నాయకులు రామలింగారెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి పార్టీ మంచి స్థానం కల్పిస్తుందని అన్నారు. పార్టీలో మొదట నుండి పనిచేస్తున్న పూసపల్లి సరస్వతికి మంత్రి కేటిఆర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. అనంతరం సరస్వతి మాట్లాడుతూ పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న తనకు మంత్రి కేటిఆర్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు ఏసిరెడ్డి రామ్‌రెడ్డి, కస్తూరి తిరుపతిరెడ్డి, సత్తు రామ్‌రెడ్డి, నాంపల్లి, కర్నే బాలయ్య, ఆత్మకూరి చంటి యాదవ్, మోతె మహేష్ యాదవ్, అడగట్ల భాస్కర్, నక్క కొమురయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డును సుందరీకరణ చేస్తున్న 4వ వార్డు కౌన్సిలర్

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*

వేములవాడ పట్టణంలోని 4వ వార్డును కౌన్సిలర్ మారం కుమార్ సుందరీకరణ చేస్తున్నారు. పట్టణంలోని ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా మోరిలో చెత్తతో నిండిపోయి ఉండడంతో విషయం కౌన్సిలర్ దృష్టికి తీసుకుపోగా వారు స్పందించి జేసిబి సాయంతో చెత్తను తీయించారు. ఈ సంద ర్భంగా వార్డు ప్రజలు మారం కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

*సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :*

సిర్పూర్ (టి) మండల కేంద్రంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు హరితహారంలో భాగంగా స్మశాన వాటికలో మొక్కలు నాటిన సిర్పూర్ (టి) సర్పంచ్ తఫియా పర్వీన్. ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతీ మొక్కని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇష్రాత్ హుస్సేన్, మోహిజ్, ఏపీఓ రామోహన్, టీఏ గద్దం శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, నాయకులు అస్లం బిన్ అబ్దుల్లా, బోర్కుట్ మోహనన, ఐకేపీ సీసీ రాజు, నాగరాణి, వీఓఏలు గ్రామ సంఘం నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బిఆర్ఎస్ అభ్యర్థిని కలిసిన కౌన్సిలర్

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును వేములవాడ పట్టణ కౌన్సిలర్ మారం కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, మారం ప్రశాంత్, కల్వకుంట్ల ప్రమోద్‌లు ఉన్నారు.

## వేములవాడలో వెలసిన వికాస్‌రావు పోస్టర్లు


*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*




వేములవాడ పట్టణంలో ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు చెన్నమనేని వికాస్‌రావు బిజెపి పార్టీలో చేరికకు సంబంధించిన పోస్టర్లు వెలిశాయి. పట్టణంలోని పలు కూడళ్లలో ఈ పోస్టర్లను ఏర్పాటు చేశారు. మొదటి నుండి ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం చేసినా కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేసే ప్రయత్నం చేశారు చెన్నమనేని వికాస్‌రావు దీప. పట్టణంలో పోస్టర్లు ఏర్పాటు చేయడంతో వేములవాడలో అసెంబ్లీ ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఎమ్మెల్యేకు రాజన్న ప్రసాదం అందించిన రాజన్న ఆలయ సంఘం

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ రంగ వ్యవహారాల సలహాదారుగా నియామకమైన ఎమ్మెల్యే రమేష్‌బాబును రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు, టిఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ శనివారం రాజన్న ప్రసాదం అందజేశారు. హైదరాబాదులోని తన నివాసంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కండువా కప్పి రాజన్న లడ్డూ ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సమాజం బాగుండాలనే ఆలోచన చాలా గొప్పది

మంథని రూరల్ - ప్రభాతవార్త

సమాజం బాగుండాలనే ఆలోచన చాలా గొప్పదని సమాజం గురించి ఆలోచించే వారు అరుదుగా ఉంటారని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం మండలంలోని భట్టుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కపిల గోశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంపైన మంచికన్నా చెడుఎక్కువగా ప్రభావితం చేస్తుందని అధికారులతో మాట్లాడే సమయంలో కొంత ఆవేశంగా మాట్లాడితే దానినే ఎక్కువగా చూపిస్తున్నారని దానిలోని మంచిని చూడలేకపోతున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుద్వార ఈప్రాంతం మంచి పర్యాటక కేంద్రంగా మారాలని తాను ఎంతగానో కృషిచేశానన్నారు. సమాజం బాగుండాలని ప్రతి ఒక్కరు బాగుపడాలి ఆకాంక్షతో తాను ముందుకు పోతున్నానని ఆయన అన్నారు. కపిల గోశాల మన సంస్కృతికి



సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ మనం ఆరాదించే గోమాతల సంరక్షణ ఉంటుందన్నారు. కపిల గోశాలకు తనవంతుగా సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, గోశాల నిర్వాహకుడు కోరవేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని మసీదువాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెకానిక్‌పాషా, షేక్‌జావేద్ ల ఆధ్వర్యంలో 50మంది ముస్లిం మైనార్టీలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారని ఏనాడు వారి అభివృద్ధి కోసం పట్టించుకోలేదన్నారు. మైనార్టీలకు ఏదో చేస్తాడని కాంగ్రెస్‌కు ఓటువేస్తే ఐదేండ్లు వెనుకబడిపోయామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎంఐఎం, బిఆర్ఎస్ పార్టీలను కలిపి అబద్దాలతో ప్రజలకు దూరంచేసిందన్నారు. ముస్లిం మైనార్టీలకు కెసిఆర్ ప్రభుత్వం అని నివాదాలుగా అండగా ఉందన్నారు. ముస్లింలో చైతన్యం వచ్చి నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరటం సంతోషకరమన్నారు. అంబేద్కర్ కలి ంచిన



ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జడ్పీటీసీ తగరం సుమలత, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు ఉమెన్‌సేఫ్టీపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గిఉండాలి

మంథని - ప్రభాతవార్త

సమాజంలోజరుగుతున్న వివిధ రకాల మోసాలు సైబర్ నేరాలు, ఉమెన్ సేఫ్టీతో పాటు ట్రాఫిక్ రూల్స్‌పై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన ఉండాలని మంథని సిఐ సతీష్ అన్నారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మహిళల రక్షణ పోలీసుల బాధ్యత పైన శనివారం ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో మంథని పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థినిలపైన జరుగుతున్న అఘాయిత్యాలు వేధింపులు, ఉమెన్ సేఫ్టీ, షీటీమ్స్, హాక్ ఐ యాప్, అభయ యాప్ ల ఉపయోగం గురించి వివరించారు. మహిళల రక్షణ కోసం నిరంతం షీటీమ్స్ పనిచేస్తున్నాయని మహిళలపైన, విద్యార్థినిలపట్ల అసభ్యకరంగా ఎవరైన ప్రవర్తిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈవ్‌టీజింగ్‌కు ర్యాగింగ్ పాల్పడే వారికి జరిమానతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు.



తాత్కాలిక ఆనందాలకోసం ఆకర్షణలకు గురై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశనుండే మంచి లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. కష్టపడి చదవి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ ఫోన్‌లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారని దీనితో సైబర్‌మోసాలు పెరిగిపోయాయని సైబర్‌నేరాల పైన ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు విద్యార్థినిలు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం ఇన్స్‌స్పెక్టర్ రహీమ్‌పాషా, ఎస్సై కిరణ్, రాణి, రాజేంద్రప్రసాద్‌తో పాటు వివిధ కళాశాలల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన తహసీల్దార్ రాణి






ప్రభాతవార్త, ఇల్లందకుంట:

ఇల్లందకుంట మండల కేంద్రంలో గల అన్ని గ్రామాల పోలింగ్ కేంద్రాలలో ఈనెల 26, 27న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ రాణి తెలిపారు. దీనిలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకొనే సౌకర్యాన్ని కల్పించారు. అలాగే ఎవరైన వారి ఓటరు కార్డులో చెర్పులు, మార్పులు చేసుకోదలచిన వారు కూడా వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుచున్నారు. దీనిలో శనివారం మండలంలోని 12 పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిధవర్ రవి, బిఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటి వృక్షార్చన కార్యక్రమంలో ఎంపిపి పావని

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



తెలంగాణ హరితహారంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని ఎంపిపి పావని శనివారం బూజునూరు గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపిపి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ గ్రామంలో హరితహారంలో భాగంగా ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం హర్షనీయమని, ఈ కార్యక్రమం వల్ల తెలంగాణ పల్లెలు పచ్చదనంతో తులతూగుతూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. అనంతరం పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బూజునూరు ఉపసర్పంచ్ బూషవేని మల్లయ్య, కార్యదర్శి రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంథని వార్త



## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ మహిళ నాయకులు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మహిళలు శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తాత్కాలిక ఇంఛార్జ్ అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ వీరికి పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి సునీల్‌రెడ్డి నాయకత్వంలో పనిచేయటానికి బిజెపిలో చేరినట్లు వారు తెలిపారు. బిజెపిలో చేరిన వారిలో ఆవునూరి పద్మ, మంథని రూప్సీ, లింగమ్మ, కొట్టె పుష్ప తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు బూడిద తిరుపతి నాయకులు కోరబోయిన మల్లికార్జున్‌పటేల్, మహిళామోర్చ కన్వీనర్ బోసెల్లి మౌనిక, ఎడ్ల సదాశివ్, శంకర్, బుర్ర రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువ చాలా విలువైనది

మంథని - ప్రభాతవార్త





ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ చాలా విలువైనదని దీనిని 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. శనివారం స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అతి ప్రధానమైనదని దీని ద్వారా అత్యంత విలువైన ప్రజాస్వామ్యం నిర్మాణం అవుతుందన్నారు. నూతన ఓటరు నమోదు, సవరణలకోసం పాఠశాలల్లో బిఎల్‌వోలను సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ వెంకట్రామిరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ మహేశ్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యవరణ పరిరక్షణ బాధ్యతగా గుర్తించాలి

మంథని - ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించి మొక్కలను నాటాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం హరితహారంలో భాగంగా కోటి వృక్షార్చరణ కార్యమంలో భాగంగా ఆయన గురుకుల పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు వచ్చిన తరువాత పర్యవరణం ఏవిధంగా మారిందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. బావి తరాల ప్రజలకు మంచి ఆరోగ్యం అందించటం కోసం నేటి తరం మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. రాష్ట్రంలో అటవీసంపదను పెంచుకోవటానికి ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం ఎంతగానో దోహదపడిందన్నారు. మొక్కలు నాటడంతోపే సరిపోదని దానిని సరంక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. నేడు నాటిన మొక్క భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ వెంకట్రామిరెడ్డి, నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదుకు యువత కదిలి రావాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు సీఈవో తెలంగాణ సూచనల మేరకు 21 ఆగస్టు,19 సెప్టెంబర్ వరకు రెండో విడత ఓటర్ జాబితాలో భాగంగా స్పెషల్ సమ్మరీ రివిజన్ అన్ని పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.శనివారం రోజున క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెట్‌పల్లి మండలం ఆరంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గల 234,235,జిల్లా పరిషత్ హైస్కూల్ 193,194,221,222,223 పోలింగ్ కేంద్రాలను,కోరుట్లలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 26,27,సెప్టెంబర్ 2,3 తేదిల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు నేపథ్యంలో బూత్‌స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంపు నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని,ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆగస్టు 26,27,సెప్టెంబర్ 2,3 తేదిల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు.జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన వారందరూ,అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులు తమ పేర్లను నమోదు చేసుకునేలా పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకునేలా మానిటర్ చేయాలన్నారు.పిడబ్ల్యుడి దివ్యాంగ ఓటర్స్ ఫామ్ 8 ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు.బూత్ లెవెల్ ఆఫీసర్ల వద్ద,తహశీల్దార్ల వద్ద బిఆర్‌వో ఆఫీస్‌లో ఎలక్ట్రోరల్ రోల్ అందుబాటులో ఉన్నదని ప్రజలు ఓటర్ జాబితాల్లో తమ పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలన్నారు.మిస్సయిన సందర్భంలో ఫామ్-6 ద్వారా సెక్షన్ 27 ఆర్‌పి యాక్ట్ ద్వారా కింద ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ముఖ్యంగా యంగ్ ఓటర్స్ ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి నాంది అనే నినాదంతో 18 సంవత్సరాలు నిండిన యువత తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు.

## టిబిజికెఎస్‌లో ఓసిపి 3 కృషి భవన్ కార్మికుల చేరికలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఓసిపి 3 కృషి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డీజిల్ బంక్ బోజర్, ఎతీ ఆపరేషన్‌కు సంబంధించిన కార్మికులు 50 మంది టిబిజికెఎస్‌లో చేరారు. ఈ మేరకు శనివారం వారికి యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబిజికెఎస్ సింగరేణి కార్మిక వర్గంకు 70కి పైగా హక్కులను సాధించిందని అన్నారు. సింగరేణి కార్మికుల చిరకాల కోరిక వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల ద్వారా సాధించడం జరిగిందని అన్నారు. నిత్యం కార్మిక వర్గంకు వెన్నంటి ఉండే ఏకైక యూనియన్ టిబిజికెఎస్ అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, శర్మ పోచం, కుక్కల రాజయ్య, శ్రీనివాస్, నరేష్, తిరుపతి, నరేందర్, యాకుబ్, సంతోష్, శ్రీకాంత్, సాగర్, శ్రీను, రాధాక్రిష్ణ, మహేష్ తదితరులున్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి,స్కిల్ డెవలప్మెంట్ మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహిళల పట్ల జరుగుతున్న హింస గురించి,వాటి పరిష్కారం గురించి వివరించారు.అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది.అలాగే బేటి బచావో బేటి పడావో పథకం గురించి అవగాహన కల్పించారు.వీటితో పాటుగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు వినియోగం,దాని ప్రయోజనాలు గురించి వివరించారు.

## మిషన్ భగీరథ సమావేశం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శనివారం మిషన్ భగీరథ సమావేశం నిర్వహించారు.రామా రావు డిప్యూటీ ఈఈ ఇంట్రా జగిత్యాల,డిప్యూటీ ఈఈ ఇంట్రా మెట్‌పల్లి ఆనంద్‌రావు,గ్రిడ్ డిప్యూటీ ఈఈ జలేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## రామగుండంలో బిఆర్ఎస్ గెలుపునకు సమష్టిగా పని చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండంలో బిఆర్ఎస్ గెలుపునకు సమష్టిగా పని చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి బిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్, రామగుండం మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి కలిశారు. రామగుండం అభ్యర్థిగా ప్రకటించబడ్డ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గెలుపు కోసం ముందుండి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె వారికి సూచించారు.

# ఓటరు జాబితా రూపకల్పనకు పకడ్బందీగా చర్యలు

**-రెండవ ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం**

**-ప్రతి నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యాచరణపై పక్కా ప్రణాళిక తయారు చేయాలి**


**-యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలి**

**-అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్,ఇతర రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభ్యులకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మన రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ,పోలింగ్ కేంద్రాల ధృవీకరణ,అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు,నూతన ఓటర్ల నమోదు,ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి,జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడత ఓటర్ జాబితా సవరణలో భాగంగా పిడబ్ల్యుడి ఓటర్స్ ఎవరైతే ఉన్నారో ఫామ్ 8 ద్వారా ధరఖాస్తు చేసుకుంటే ఎలక్షన్ నిర్వహణ రోజు వీల్‌చైర్స్ గానీ,స్టిక్స్ ఇతర సౌకర్యాలు కల్పనపై ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌స్థానిక సంస్థలు దివాకర్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత,జగిత్యాల,కోరుట్ల,ఆర్డీవోలు పాల్గొన్నారు.






## తహశీల్దార్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

పాలకుర్తి, ప్రభాతవార్త.



పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి తమ పట్ల దురుసుగా ప్రవర్తించి, తమను ఇష్టారీతిగా దూషించడం జరిగిందని జిడినగర్ ఎంపి టిసి బందారి శ్రీవాణి కిరణ్‌తోపాటు పలువురు మహిళలు బసంతనగర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. తాము జీవో నెంబర్ 59ని అనుసరించి, స్థలాల క్రమబద్ధీకరణపైన అప్లై చేసుకోవడం జరిగిందని ఎంపిటిసి బందారి శ్రీవాణి కిరణ్ పేర్కొన్నారు. అయితే శనివారం ఉదయం పాలకుర్తి తహశీల్దార్ తమ ఇంటికి వచ్చి ఇష్టారీతిన పరుష పదజాలంతో అసభ్యకరంగా దూషించడం జరిగిందని ఆమె తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. మీ ఇంట్లో మగవాళ్ళు ఇంట్లో ఏం చేస్తున్నారని, గాజులు తొడుక్కొని ఉన్నారా అంటూ దూషించారని వారు పేర్కొన్నారు. మాతోపాటు జంపాల శాంత, తన భర్త లేడు చనిపోయాడని చెబుతున్నప్పటికీ ఆమెను కూడా అసభ్యకరంగా దూషించడం జరిగిందని, అలాగే గోషిక స్రవంతిని కూడా నానా రకాలుగా తహశీల్దార్ దుర్భాషలాడటం జరిగిందని బాధితులంతా బందారి కిరణ్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో గుర్రం నంబయ్య, మామిడాల లక్ష్మణ్, ఉండ్రాల శశిరేఖ, జంపాల శాంత, గోషిక స్రవంతి, బందారు లక్ష్మి తదితరులున్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన ఉండాలి





**- రైతు సురేందర్‌రెడ్డిని అభినందించిన కలెక్టర్**

**మంథని - ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో ఆదునిక పరిజ్ఞానం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రైతులు ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేసేవిధంగా ముందుకు రావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం మంథని మండల కన్నాల గ్రామంలో ముస్కుల సురేందర్‌రెడ్డి అనేరైతు ఆదునిక పద్ధతిలో డ్రోన్‌ను ఉపయోగించి వరిపోలాలకు పురుగుల మందు చల్లుతున్న విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. సిరిపురం గ్రామంలో కోటి వృక్షార్చన కార్యక్రమానికి వెళ్లి వస్తున్న జిల్లా కలెక్టర్ సురేందర్‌రెడ్డి చేస్తున్న ఆదునిక వ్యవసాయాన్ని చూసి ఆగిన కలెక్టర్ దాదాపు 30 నిముషాల పాటు డ్రోన్ ద్వార పురుగు మందులు పిచ్‌కార్ చేసేవిధానాన్ని గమనించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వ్యవసాయానికి సరిపడ కూలీలు అందుబాటులో దొరకటం లేదని వరినాటు నుండి మొదలు కొని పంట చేతికి వచ్చే వరకు రైతుల ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు. దీనితో రైతులకు సమయం వృదాకాదని అదేవిధంగా డబ్బులు కూడ ఆదా అవుతాయన్నారు. కన్నాల గ్రామంలో రైతుల ముస్కుల సురేందర్‌రెడ్డి వ్యవసాయంలో ఉపయోగిస్తున్న ఆధునిక విధానం డ్రోన్ ద్వార పురుగుల మందులు చల్లటం అభినందనీయమన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ రైతు సురేందర్‌ను అభినందించారు. ఇదే పద్ధతిని జిల్లాలోని రైతులు ఉపయోగించే విధంగా రైతులకు అవగాహన కల్పించటానికి కృషిచేస్తామన్నారు. ఆధుదనిక పద్ధతుల ద్వార వ్యవసాయం చేస్తే పంట దిగబడి కూడ ఎక్కువగా వస్తుందని రైతు సురేంందర్‌రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా డ్రోన్ ద్వార పంటపొలాలకు, చేను చెలకల్లో తక్కువ సమయంలో పిచ్‌కార్ చేయవచ్చునని దీనిని జిల్లాలోని రైతులందరికి అందుబాటులోకి తీసుకరావటానికి ప్రభుత్వ పరంగా సబ్సీడీ ద్వార అందించే విధంగా చూడాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో హనుమ నాయక్, కన్నాల సర్పంచ్ చిదురాల మంగ దామోదర్‌రెడ్డి, రైతులు ముస్కుల రమేష్‌రెడ్డి, తోకల మల్లేశ్, గుడిసె గట్టయ్యయాదవ్,పోయిల బాపు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో బండి సంజయ్



**వేములవాడ ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని శనివారం బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకుని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కళ్యాణమండపంలో అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట బిజేపి ఎన్నికల ఇంచార్జీలు జిల్లా అద్యక్షులు ప్రతాపరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అద్యక్షులు సంతోష్‌బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపు బాలరాజు తదితరులు ఉన్నారు.

# విప్లవంతో దిగుమతి స్థాయి నుండి ఎగుమతి స్థాయికి చేరుకున్నాం

**- రూ.2.30 కోట్ల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేశాం**

**- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**






**కరీంనగర్ ప్రభాతవార్త:** నీలి విప్లవంతో దిగుమతి స్థాయి నుండి ఎగుమతి స్థాయికి చేరుకున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం ఎల్ఎండి జలాశయంలోని గంగమ్మ దేవాలయం వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో 100 శాతం ఉచితంగా చేప పిల్లలను నగర మేయర్ వై.సునీల్‌రావు, జెడ్పీచైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు అధికారంతో కలిసి విడుదల చేశారు. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంరతి మాట్లాడుతూ.. కులవృత్తులను కాపాడుకోవాలని సీఎం కేసీఆర్ నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు, గొల్ల కురుమలకు సబ్సిడీ గొర్రెలు, ముదిరాజులకు వంద శాతం సబ్సిడీతో చెపల పంపిణీ చేస్తున్నారన్నారు. నీలి విప్లవం తీసుకువచ్చి ముదిరాజ్‌ల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. 2014 నుండి 2023 వరకు కరీంనగర్ జిల్లాలోని చెరువులు, కుంటలు, జలాశయాల్లో 10 కోట్ల 45 లక్షల విలువ చేసే 12 కోట్ల 35లక్షల చేప పిల్లలు విడుదల చేశామని, 9 సంవత్సరాల కాలంలో 29627.52లక్షల విలువ చేసే 49వేల 379 టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. లోయర్ మానేరు జలాశయంలో ప్రతి సంవత్సరం 30 లక్షల చేప పిల్లలు విడుదల చేస్తామని, ఇప్పటి వరు 3 కోట్ల 43 లక్షల విలువ చేసే కోటి 55 లక్షల రొయ్య పిల్లలను విడుదల చేస్తే 4676లక్షల విలవు చేసే 7793 టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. చేపల దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే స్థాయి తెలంగాణ చేరుకుందన్నారు. దురదృష్టవశాత్తూ మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు 5 లక్షల ప్రమాద భీమా, అంగవైకల్యం చెందిన వారికి రూ.2లక్షలు ఇస్తున్నామని అన్నారు. సిఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణ నుంచి వలసలు ఇతర ప్రాంతాలకు తగ్గి, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వలసలు పెరిగాయని అన్నారు. ఈ మత్స్య సంపదను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జెడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ బి.గోపి, అనదపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, జిల్లా మత్స్యశాఖ అధికారి దేవేందర్, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారందరూ, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులకు ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేయాలని, జిల్లాలో జూనియర్, డిగ్రీ కళాశాలలో, వివిధ వృత్తి నైపుణ్య విద్యార్థులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రధానోపాధ్యాయుల సహకారంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ మధుసూదన్, తహశీల్దార్ రాజ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నవీన్ రావు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు తదితరులున్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శుక్రవారం భారత జాగృతి అధ్యక్షురాలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులురాలు ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయింపునకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి బిఆర్ఎస్‌కు చెందిన టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, బిఆర్ఎస్ నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు.



# నవజాత శిశువులకు అందుబాటులోకి 108 ప్రత్యేక వాహనం

**- పిడియాటిక్ ఐఎఫ్‌టి మొబైల్ ఇంటేన్సిప్ కేర్ సామార్ధ్యాలతో వాహనాలు**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాఓ నవాజత శిశువులను సంరక్షించి, వారు వ్యాధుల బారిన పడకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నవాజత శిశువుల కోసం ప్రత్యేక 108 వాహనాలను ఏర్పాటు చేసిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కేంద్రంలోని మాతశిశు ఆరోగ్య కేంద్రం వద్ద అత్యాధూనిక సాంకేత సదుపాయాలు కలిగిన 108 వాహనాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి గుంగల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నవజాత శిశువులకు వ్యాధులు సంక్రమణ అవకాశాలు అధికంగా ఉంటాయని, అలాంటి పరిస్థితుల్లో వారికి మెరుగైన వైద్యం అందించడానికి ఇతర ఆసుపత్రులకు తరలించే క్రమంలో అనారోగ్యం కారణంగా ఇబ్బందులకు గురికాకుండా ఉన్నతస్థాయి సంరక్షణను అందించేలా అధునాతన వెంటిలేటర్, పర్యవేక్షణ సామర్థ్యాలతో పిడియాట్రిక్ ఐఎఫ్టఇ అనే ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వాహనంలో 14 రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ కృష్ణప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితాదేవి, ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.